తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
25 జూలై 2026
పేజీలు : 8

## తోలి ఏకాదశికి ముస్తాబైన
# దేవరచర్ల ముని శివాలయం

13వ శతాబ్దం నాటి చారిత్రక క్షేత్రంలో అధ్యాత్మక శోభ – భక్తులకు అన్ని పర్యాట్లు పూర్తి







### ప్రత్యేక పర్వాట్లు

- ప్రత్యేక పూజలు, అభిసేకాలు, మహామంగళహారతి
- అన్నదానం, తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు
- పారిశుద్ధ్యం, భద్రత, వాహనాల నిలుపుదల సోకర్యం
- పూజా సామగ్రి ప్రత్యేక కేంద్రంలో అందుబాటులో
- భక్తుల రాకపోకలకు అనుకూల మార్గాలు, సూచిక బోర్డులు





స్థలం : దేవరచర్ల ముని శివాలయం, నల్లమల్ల అడమల్లో
పర్వదినం : తొలి ఏకాదశి
పూజలు సమయం : ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు
సేవలు : అన్నదానం, తీర్థప్రసాదం, తాగునీరు, విశ్రాంతి వసతులు

హరహర మహాదేవ్... భక్తులకు స్వాగతం - అందరికి ఆహ్వానం



## పగిలిన మిషన్ భగీరథ పైప్ లైన్.. నీళ్లు వృధా

**పెద్ద కొడప్గల్ జూలై 24 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని చావునితండా గ్రామ సమీపంలో మిషన్ భగీరథ నీళ్లు వృధాగా పోతున్నాయి. మన్నీరాం తండా నుంచి పోచారం గ్రామం వైపు వెళ్లే ప్రధాన పైప్ లైన్ పగిలి వేల లీటర్ల నీళ్లు వృథా అవుతున్నాయి. తాగటానికి నీళ్లు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో ఇక్కడ నీళ్లు వృధాగా పోవటంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి నీటి వృధాను అరికట్టాలని కోరుతున్నారు.

# అప్రకటిత కరెంటు కోతలతో అంధకారం

## బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులకు వినతి పత్రాలు

**కొండమల్లేపల్లి, జులై 24 (జనంసాక్షి):** తెలంగాణలో వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు నాణ్యమైన నిరంతర విద్యుత్‌ను సరఫరా చేయాలని బీఆర్ఎస్ నేతలు మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్, సీనియర్ నేత కేతావత్ భీల్యా నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అప్రకటిత కరెంటు కోతల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సరిపడా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ సరైన ప్రణాళిక లోపం వల్ల కరెంట్ కోతలు వస్తున్నాయని వారు ఆరోపించారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం ఎదుట రైతులకు నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ కోతలు తీవ్ర స్థాయిలో కొనసాగుతున్నాయని రైతులు వరి నాట్లు వేస్తున్న కీలక సమయంలో తరచూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం వల్ల వ్యవసాయ పనులు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తూ ఆందోళనలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాను వెంటనే అమలు చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న విద్యుత్ కోతలను తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ



కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నేనావత్ కిషన్ నాయక్, కంకణాల వెంకట్ రెడ్డి, టీవీఎన్ రెడ్డి, రామావత్ దస్రు నాయక్, రాజినేని వెంకటేశ్వర్ రావు, దొంతం చంద్రశేఖర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు, చింతపల్లి సుభాష్ గౌడ్, బొడ్డు గోపాల్ గౌడ్, రేటినేని ముత్యపు రావు,కేసాని లింగా రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్ రావు, ముత్యాల సర్వయ్య, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, జర్పుల లోక్య నాయక్, గాజుల ఆంజనేయులు, ముక్కమల్ల బాలయ్య, కేతావత్ రవీందర్, మునగాల అంజిరెడ్డి, యాసాని రాజవర్ధన్ రెడ్డ, బిఆర్ఎస్ సర్పంచులు, కౌన్సిలర్స్, మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ పూర్తి చేయాలి



**సూర్యాపేట (జనంసాక్షి):** సూర్యాపేట పట్టణంలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని వెంకన్న బావి ప్రాంతంలో, మానస నగర్ ప్రాంతాలలో వారు పర్యటించి, ఓటర్ల నమోదు, ఫారాల సేకరణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అర్హులైన ఓటరు జాబితా నుంచి మిగిలిపోకుండా, ఇంటింటికీ వెళ్లి పూర్తి స్థాయిలో ధృవీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలు కూడా తమ ఓటరు వివరాలను పరిశీలించుకుని, అవసరమైన పత్రాలను సమర్పించి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పొలగాని బాలు గౌడ్, 13వ వార్డు కౌన్సిలర్ భూక్య కౌసల్య, భూక్య మహేష్, సర్ పరిశీలకులు డీసీసీ కార్యదర్శి నెరెళ్ల మధు గౌడ్, మాజీ కౌన్సిలర్ వల్దాసు దేవేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, శ్రీదండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, నాయకులు అయ్యన్న, చంటి, వినయ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, మద్దెబోయిన శ్రీనివాస్, పడిదల రవి, చెరుకు రాము, ఫసి తదితరులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి వేడుకలకు ముస్తాబైన దేవరచర్ల ముని శివాలయం

**చందంపేట జూలై 24 (జనంసాక్షి)**

చందంపేట మండలం య ల్మలమంద గ్రామపంచాయతీ పరిధిలోని దేవర చర్లలో కొలువైన ముని శివాలయం నల్లమల్ల అభయారణ్యంలో సహజసిద్ధమైన ప్రకృతి సోయగాల నడుమ కొలువై ఉన్న చారిత్రక దేవరచర్ల ముని శివాలయం తొలి ఏకాదశి పర్వదిన వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. క్రీస్తుశకం 13వ శతాబ్దంలో రేచర్ల పద్మనాయకుల కాలంలో నిర్మించబడిన ఈ ప్రాచీన శైవక్షేత్రం శతాబ్దాల చరిత్రను తనలో దాచుకుని నేటికీ భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందిస్తోంది. ప్రకృతి అందాలు, కొండలు, లోయలు, పచ్చని అడవుల మధ్య వెలసిన ఈ ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తోంది.

ప్రతి ఏడాది తొలి ఏకాదశి సందర్భంగా ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, మహామంగళహారతులు, రుద్రపారాయణాలు, శివనామస్మరణ వంటి ధార్మిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చే అవకాశం ఉండటంతో ఆలయ ప్రాంగణాన్ని అందంగా అలంకరించి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్ది, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

ఈ కార్యక్రమాల నిర్వహణను ముని దేవుని హేమా సౌకార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టారు. ట్రస్ట్ చైర్మన్ కేతవత్ హేమ్లాల్ నాయక్, వైస్ చైర్మన్ లక్ష్మన్ నాయక్, సభ్యులు ప్రతాప్ సింగ్, భాధర్ సింగ్, బావోజి లక్ష్మణ్ నాయక్ తదితరులు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతి అంశాన్ని సమన్వయం చేస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించారు.

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంతో పాటు సమీప గ్రామాలు, ఇతర జిల్లాలు, పొరుగు ప్రాంతాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో హాజరుకానున్న నేపథ్యంలో తాగునీటి సౌకర్యం, అన్నదాన కార్యక్రమం, విశ్రాంతి కోసం ప్రత్యేక ప్రదేశాలు, పారిశుద్ధ్య చర్యలు, వాహనాల నిలుపుదల ఏర్పాట్లు, భక్తుల రాకపోకలకు అనువైన మార్గాల ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆలయానికి చేరుకునే మార్గాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేసి భక్తులు సులభంగా చేరుకునేలా చర్యలు తీసుకున్నారు.

ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన పూజా సామగ్రి ఆలయ గుట్టపై ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రంలోనే లభించేలా ఏర్పాట్లు చేసినట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. భక్తులు బయట నుంచి పూజా సామగ్రి తీసుకురావాల్సిన అవసరం లేకుండా అన్ని వస్తువులు అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు.

తొలి ఏకాదశి రోజున ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, మహామంగళహారతి, తీర్థప్రసాదాల పంపిణీ నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఆలయానికి విచ్చేసే ప్రతి భక్తుడికి గౌరవప్రదంగా సేవలు అందించడం తమ లక్ష్యమని ట్రస్ట్ సభ్యులు వెల్లడించారు.

నల్లమల్ల అభయారణ్యంలో వెలసిన ఈ ప్రాచీన శివాలయం కేవలం ఒక ఆధ్యాత్మిక క్షేత్రం మాత్రమే కాకుండా చారిత్రక వారసత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. రేచర్ల పద్మనాయకుల కాలంలో నిర్మితమైన ఈ ఆలయాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రకృతి అందాలు, ప్రశాంత వాతావరణం, ఆధ్యాత్మిక అనుభూతి కలగలిసిన ఈ క్షేత్రం ప్రతి భక్తుని మనసును ఆకట్టుకుంటుంది.

తొలి ఏకాదశి సందర్భంగా స్వామివారి దర్శనం కోసం విచ్చేసే భక్తులు ఆలయ సంప్రదాయాలను పాటిస్తూ ప్రశాంతంగా దర్శనం చేసుకోవాలని, నిర్వహణ కమిటీ సూచనలను అనుసరించాలని ట్రస్ట్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. భక్తులందరికీ సురక్షితమైన, సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు.

హరహర మహాదేవ్ నినాదాలతో మారుమోగనున్న దేవరచర్ల తండా శ్రీ ముని శివాలయం తొలి ఏకాదశి వేడుకలు ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలవనున్నాయి. వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని దైవానుగ్రహం పొందాలని ట్రస్ట్ సభ్యులు ఆకాంక్షించారు.








## నీట్ పేపర్ లీకేజీ పై నిరసన విద్యాసంస్థల బంద్

### నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ రద్దు చేయాలి

### వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్

**కోదాడ( జనం సాక్షి):**

నీట్ పేపర్ లీకేజీ ఘటనపై ప్రశ్నిస్తున్న విద్యార్థుల గొంతుకలను అణచివేస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఉక్కుపాదంతో తొక్కుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని, నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహించి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీలు బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మరబోయిన నరేష్, పిడిఎస్యు జిల్లా నాయకులు పొన్నం బ్రహ్మం, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండల్, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రవి, డివైఎఫ్ఐ నాయకులు జంగంపల్లి సాయి కుమార్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వం, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగించడం, నిర్బంధ చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. బీజేపీ ప్రభుత్వ పాలనలో నీట్ పరీక్షకు సంబంధించిన పేపర్ లీకేజీలు మూడు సార్లు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిన నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీలు, టియర్ గ్యాస్ దాడుల కారణంగా తీవ్రంగా గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్సతో పాటు తగిన ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల గొంతుకలను అణచివేయడం కాకుండా, వారి సమస్యలను పరిష్కరించే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో దశల వారి ఆందోళన కార్యక్రమంలో ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు, ఏఐవైఎఫ్, పివైఎల్, డివైఎఫ్ఐ నాయకులు నవీన్, ఉపేందర్, గంట నాగరాజు, షేక్ నాగుల్ మీరా, ఖదారు మధు, మాదాసు చరణ్, తుమ్మల అరవింద్, మీసాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు

పి.ఏ.పల్లి,జూలై 24(జనంసాక్షి):

పి.ఏ.పల్లి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కె టి ఆర్ జన్మదిన వేడుకలను బి ఆర్ ఎస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె టి ఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు రాయణబోయిన శ్రీనివాస్ యాదవ్,కిషన్ నాయక్,వార్డు సభ్యులు నారాయణదాస్ వెంకన్న బి ఆర్ ఎస్ నాయకులు బాలేష్,పేర్ల రవి,మణిపాల్,పాపయ్య,రామస్వామి, రమణంపల్లి వెంకటయ్య,ప్రవీణ్,రాము,అశోక్,సైదయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎస్.ఐ సురేష్ యాదవ్‌కు ఘన సన్మానం: యాదవ సంఘం

**మాడ్గులపల్లి జూన్ 24 (జనంసాక్షి ):**

మండల కేంద్రంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం మాడ్గులపల్లి శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్.ఐ సురేష్ యాదవ్ ను సంఘ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు శుక్రవారం ఎస్.ఐ ని కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు

ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల రక్షణకు ఎస్.ఐ సురేష్ యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం మండల అధ్యక్షుడు ఊరిచింది సైదులు, నాయకులు మండలి దుర్గయ్య, ఊరిచింది సుధీర్, ఊరిచింది గంగరాజు, లొడంగి శ్రవణ్, బొల్లం నరేష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

**చింతలపాలెం(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కిం గ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను శుక్రవారం చింతలపాలెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకు లు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశా రు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మోర్తాల వెంకటరెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ అభివృద్ధిలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని,యువతకు ఆదర్శ నాయకుడిగా నిలిచారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం,పారిశ్రామిక అభివృద్ధి, ఐటీ రంగం విస్తరణలో ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండ ల అధ్యక్షుడు మోర్తల వెంకటరెడ్డి, చింతలపాలెం గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి,మాజీ ఎంపీటీసీ తోడేటి మహత్యం, మాజీ సర్పంచ్ భూక్యా లక్య,పెరుగు సుబ్బారావు,షేక్ మైబల్లి, మేడిశెట్టి హనుమంతరావు,గోపిరెడ్డి శివారెడ్డి,రామ ప్రభాకర్,ఉసిరికాయల వెంకటేశ్వర్లు,కాకునూరి గోవిందరెడ్డి, ఎర్రబోలు అంకిరెడ్డి,ఎర్రబోలు రామిరెడ్డి, ఎర్రబోలు వెంకటప్పారెడ్డి,షేక్ షబీల్, షేక్ రఫీ,ఎర్రం లక్ష్మారెడ్డి,చింతలచెరువు వెంకటేశ్వర్లు,షేక్ రియాజ్,షేక్ మౌలా, షేక్ హుస్సేన్ సాబ్,షేక్ ఉమర్,షేక్ నాగుల్ మీరా,షేక్ యాకూబ్ అలీ,షేక్ ఇస్మాయిల్, చింతిరాల సైదులు, చింతిరాల సంపత్,చింతిరాల శ్రీను, పేరుపొంగు శ్రీను,చెడపొంగు ఆనంద్, కీర్తి లాలయ్య,షేక్ షాహిద్,భూక్యా అమ్మారు,బాణావత్ సైదా,ఎస్.కె. రసూల్,మునగ లింగరాజు,దొంగల సైదులు,షేక్ లత్తీ సాబ్,ఎర్రబోలు నరేందర్ రెడ్డి,బత్తిని సుబ్బయ్య, చింతలచెరువు శ్రీను,గూడెపు నానయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి తో వర్షాభావ పరిస్థితిని ఎదుర్కోవచ్చు

## సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్

**తుంగతుర్తి జులై 24 (జనంసాక్షి)**
వర్షాభావ పరిస్థితులలో వంట మార్పిడి విధానాన్నిఅవలంబించాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు, శుక్రవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల అధికారుల ఆదేశానుసారం ఎల్ నినో ప్రభావంపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ద్వారా ప్రస్తుత ఖరీఫ్ పంటల ప్రణాళికలలోప్రజలకు కల్పించి రైతుల అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారుఅని అన్నారు, ఖరీఫ్ సీజన్లో తెలంగాణలో సాధారణం కంటే వర్షాపాతం తక్కువగా నమోదయి అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) సీజనల్ మరియు పొడిగించిన కాలపరిమితి అంచనాలను పేర్కొంది అని అన్నారు, ఈ నేపథ్యంలో, సూర్యాపేట జిల్లా యంత్రాంగం జిల్లాలోని రైతులు తమ ఖరీఫ్ సాగు ప్రణాళికను సిద్ధం చేసుకొనేటప్పుడు తగిన జాగ్రత్త వహించాలని సూచించారు, ఈ ఖరీఫ్ పంట మార్పిడి సాగు, తక్కువ నీటి అవసరమయ్యే ఆకుకూరలు, కూరగాయలు,మెట్ట పంటల సాగుపై విస్తృతంగా అవగాహన కల్పించారు. వ్యవసాయంలో మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించడం, తక్కువ నీటితో అధిక దిగుబడినిచ్చే పంటలను ఎంపిక చేసుకోవడం, వాన పంటల సాగును ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుకోవచ్చని అన్నారు, అదేవిధంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై సర్ కార్యక్రమాలపై గ్రామ ప్రజలకు కళారూపాల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో



తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ ఘంటా బిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము, గడ్డం ఉదయ్, పల్లెల లక్ష్మణ్, పాక ఉపేందర్, మద్దిరాల మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ, నెమ్మది స్రవంతి, గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...



## హుజూర్‌నగర్‌లో 'ఫ్రైడే - డ్రై డే' కార్యక్రమం

### -దోమల నివారణకు మున్సిపల్, వైద్య శాఖ సంయుక్త తనిఖీలు

**హుజూర్‌నగర్, జూలై 24 (జనంసాక్షి) :**
"సఫాయి అప్నా, బీమారీ భగావో" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలో 'ఫ్రైడే-డ్రై డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ సూచనలు, మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం. అశోక్, వైద్య ఆరోగ్యశాఖతో కలిసి 6వ, 20వ, 21వ వార్డుల్లో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం. అశోక్ మాట్లాడుతూ పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ వారితో కలిసి ముందస్తు చర్యల్లో భాగంగా ఇళ్లలోని గాబులు, రోళ్లు, పూలకుండీలు, కూలర్లు, పాత టైర్లు, మురికి నీటి గుంతల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. నీటిని తొలగించలేని చోట్ల ఆయిల్ బాల్స్ వేయడం, డ్రైనేజీలలో డెమో పాస్ ద్రావణాన్ని పిచికారీ చేయడం జరిగింది. దోమల లార్వా పెరగకుండా ప్రజలు కూడా ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రత పాటించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ పద్మ, హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, మాధవి, కవిత, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తన్నల కష్టాల వేళ బర్త్‌డే వేడుకలకు కేటీఆర్ దూరం

### గుర్రంపోడు దవాఖానలో రోగులకు పండ్ల పంపిణీ..

### మొక్కలు నాటిన పాశం గోపాల్ రెడ్డి బృందం

గుర్రంపోడు జూలై 24 (జనంసాక్షి)
రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందుల నేపథ్యంలో, తన 50వ జన్మదిన ఆర్భాటాలకు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్ణయించుకున్నారు. ఫ్లెక్సీలు, కేక్ కటింగ్‌ల వంటి అనవసర ఖర్చులను పక్కన పెట్టి, పేదలకు సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పిలుపు మేరకు గుర్రంపోడు మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాశం గోపాల్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కేటీఆర్ ఆదేశాల ప్రకారం, కార్యక్రమంలో భాగంగా ఆర్భాటాలకు దూరంగా ఉంటూ సమాజానికి ఉపయోగపడేలా ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుకుంట్ల రాజేష్ రెడ్డి, కురుమారెడ్డి, వేముల యాదయ్య, రఘుపతి రెడ్డి, సతీష్ కుమార్, వినయ్, వెలుగు నవీన్, శ్రీను, పవన్, మూడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట మున్సిపాలిటీ సమగ్రాభివృద్దే లక్ష్యం

**సూర్యాపేట(జనంసాక్షి):**
సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డును సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. శుక్రవారం



జిల్లా కేంద్రంలోని 5వ వార్డు దురాజ్‌పల్లిలో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందన్నారు. డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వార్డుల వారీగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ధరావత్ విజయ సక్రు నాయక్, నాయకులు మద్దెబోయిన శ్రీనివాస్, మద్దెబోయిన తిరుమలేష్, నబి ఖాన్, కొత్తపల్లి వెంకన్న, ఇమ్రాన్ ఖాన్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుక

నేరేడుచర్ల జూలై 24 (జనంసాక్షి):పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అన్నదానం నిర్వహించి, అదేవిధంగా నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ వల్ల అమరులైన విద్యార్థులకు నివాళిగా మౌనం పాటించి, ఢిల్లీలో జరుగుతున్న ధర్నా చేస్తున్న విద్యార్థులకు సంఘీభావంగా మద్దతు ప్రకటిస్తూ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిన్నబోయిన సైదులు, మాజీ మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, పట్టణ మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు చిత్తలూరు సైదులు,ఎల్లబోయిన లింగయ్య, రాపోలు నవీన్, ఒకటవ వార్డు కౌన్సిలర్ రవి నాయక్, మాజీ మాజీ గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, ఇంజమూరి రాములు, పోకబత్తిని శేఖర్, మాజీ సర్పంచ్ నన్నే పంగా లక్ష్మి , నందిపాటి గురవయ్య, వస్కుల సుదర్శన్,సుమో శ్రీను చిట్యాల శ్రీను, కైరున్ బి, శ్వేత, ఇంజమూరి శ్రీను, పోలగాని భరత్, సైదిరెడ్డి, రామస్వామి యాదగిరి,సుందరయ్య, సోమిరెడ్డి, వెంకటేశ్వరరావు, నాగరాజు, రవీందర్ రావు ,రవీందర్, కాశీ, తదితరులు పాల్గొన్నారు.



## పార్ధివాదేహానికి నివాళులార్పించిన మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ కుమార్

### అంతిమయాత్రలో పాల్గొన్న నోముల భగత్

**హాలియా జనం సాక్షి జూలై 24**
త్రిపురారం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అనుముల సుధాకర్ రెడ్డి గారి సతీమణి అనుముల ధనలక్ష్మి గారు మరణించడం వలన వారి పార్ధివా దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, అంతిమయాత్రలో పాల్గొన్న ×బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ గారు �: ఎమ్మెల్సీ యం. సీ కోటి రెడ్డి గారు ఃరాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్
ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణ, శ్యామ్ సుందర్ రెడ్డి, మజ్జిగపు వెంకట్ రెడ్డి, జంగిలి శ్రీను, కోటి రెడ్డి, నగిరి వెంకన్న, నగిరి శ్రీను, పల్లెబోయినా సైదులు,చింతకాయల యాదయ్య, శివ,దస్తగిరి,జంగిలి రామలింగయ్య, బాతుకు నాగయ్య, గట్టిగోర్ల సతీష్,బరాన్,తిరుపతి, తదితర మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## సిఐని సన్మానించిన స్వర్ణకారులు



**హాలియా జనం సాక్షి జూలై 24**
ఇటీవల కాలంలో హాలియా సీఐగా బాధ్యతలు స్వీకరించిన కే రాఘవరావును శుక్రవారం మర్యాదపూర్వకంగా. కలిసి హాలియా పట్టణ స్వర్ణకారులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కటకం మురళి చారి సెక్రటరీ వల్లెం ప్రశాంత్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ గుండా రమేష్ ముఖ్య సలహాదారులు శ్రీరామదాసు వీరాచారి గొట్టిముక్కల నరేష్ మారోజు నరేష్ దిలీప్ కుమార్ కటకం జయశంకర్ మోర షణ్ముఖ చారి మునగాల కనక చారి ముప్పవరం శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర దేవాలయ నూతన కమిటీకి ఆత్మీయ ఘన సన్మానం

**కొండమల్లేపల్లి, జులై 24 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని హైదరాబాదు రోడ్డులో గల మల్లెలగట్టు శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి సేవా ట్రస్ట్ నూతన కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన బండారు సుధాకర్ (రాము), కోశాధికారిగా ఎన్నికైన పాంపాటి శ్రీధర్ లను శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి సంపూర్ణంగా కృషిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు సముద్రాల దనయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం నాయకులు నీలా లక్ష్మయ్య, రాచమల్ల నరసింహ, నీలా రవీందర్, ముచ్చర్ల కరుణాకర్, తడకమళ్ళ శ్రీనివాస్, విఠల్, ఆకుతోట వెంకటేశ్వర్లు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీ విద్యార్థుల నిరసనకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ

**- నల్లరిబ్బన్లు కండ్లకు కట్టుకొని నిరసన**

**- నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలి?**

**మునగాల, జూలై 24(జనంసాక్షి):**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో బాధ్యులపై చర్యలు తీసుకోకుండా, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు నిర్వహిస్తున్న నిరసనను అణిచివేసేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం అక్రమంగా లాఠీచార్జి చేసి అరెస్టు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ అన్నారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ సంఘటనపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ, ప్రశ్నాపత్రం లీకేజీ కి ప్రధాన కారకుడైనకేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, ఢిల్లీ నిరసన ప్రదర్శన పై నిర్వహించిన లాఠీచార్జ్ మరియు అక్రమ కేసుల వ్యవహారంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయవిచరణ నిర్వహించాలని, భవిష్యత్తులో ఎలాంటి లీకేజీలు జరగకుండా పార్లమెంటులోకఠినమైన చట్టాలు తీసుకురావాలని తదితర డిమాండ్లతో శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు తమ కండ్లకు నల్లరిబ్బన్లు కట్టుకొని దేశంలోఅంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం అమలు కావడం లేదని, నరేంద్ర మోడీ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, వల్లపురెడ్డి రాంరెడ్డి, సర్పంచులు ఆరే సురేందర్ రెడ్డి, మొగిలిచర్ల సత్యనారాయణ, బుసి వెంకటేశ్వర్లు, రాంపంగు సుందరయ్య, ముకుందాపురం మాజీ సర్పంచ్ దాసరాజు రాధ, మునగాల పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, నాగిరెడ్డి, ఎల్పి రామయ్య, గడ్డం లింగయ్య, ఇంద్రశేఖర్ రెడ్డి, నర్రా వెంకటరెడ్డి, సైదా, నాగబాబు, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడులో ఘనంగా కేటీఆర్ బర్త్‌డే: ఆస్పత్రిలో పండ్ల పంపిణీ, కేజీబీవీ విద్యార్థినులకు కిట్ల అందజేత



భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు గుర్రంపోడు మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో, పార్టీ నాయకులు నాగలవంచ నరసింహారావు ఆర్థిక సహాయంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, విద్యార్థినులకు అవసరమైన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు మాట్లాడుతూ.. ప్రజా నాయకుడు కేటీఆర్ పుట్టినరోజున ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉంటూ ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాశంగోపాల్ రెడ్డి, బుడ్డారెడ్డి గూడెం సర్పంచ్ బాలకృష్ణ,చామలోని బావి సర్పంచ్ చెవ్వ రమేష్, మక్కపల్లి సర్పంచ్ అందుగుల శీను, మండల సీనియర్ నాయకులు కేసాని వెంకటరెడ్డి, కూనూరు సైదిరెడ్డి, రామారావు, వెలుగు శంకర్, కామల్ల రాములు, నాగులవంచ నాగేశ్వరరావు, పోలేపల్లి యాదయ్య, నగేష్, గిరి, గోవర్ధన్ చారి, నవీన్ రెడ్డి,శ్రీనివాసచారి, దోటి భూషలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

హాలియా. జనం సాక్షి జూలై 24
. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ . కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్. ట్రై కార్ మాజీ చైర్మన్ రామచంద్రనాయకు నిడమనూరు మండల కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకుపండ్లు పంపిణీ చేసి, మొక్కలు నాటినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. కేటీఆర్ సేవలను కొనియాడారు తెలంగాణ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన గొప్ప మౌనత వ్యక్తి అని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు తాటి సత్యపాల్, బొల్లం సైదులు, మాజీ పట్టణ అధ్యక్షులు మాచర్ల దాసు,నల్లబోతు వెంకటేశ్వర్లు,లకుమాల మధు బాబు, మాజీ ఎంపీటీసీ బత్తుల నరేందర్,పాక్స్ డైరెక్టర్ కేశబోయేనా జానయ్య గౌడ్ , కేశ శంకర్, సర్పంచ్ లు కురుమేటి నర్సింహా వీరబోయేనా నాగరాజు, కొండల్ ముదిరాజ్, గన్నేపాక లక్ష్మణ్, ఉన్నం ఈశ్వర్, లకుమాల లింగయ్య భాస్కర్, జమ్మలపూడి




నర్సింహా,పసుల రవి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 7, 8వ వార్డులలో వర్షపు నీటి సంరక్షణ, డ్రై డే -ఫ్రైడే పై అవగాహన కార్యక్రమం

**నేరేడుచర్ల జూలై 24 (జనంసాక్షి).**
భూగర్భ జలాల పెంపు, నీటి కొరత నివారణ, భవిష్యత్ తరాలకు నీటి వనరుల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని 7వ, 8వ వార్డులలో కమిషనర్ డ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైద్రాబాద్ ఆదేశాల మేరకు వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు పై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంతో పాటు డ్రై డే -ఫ్రైడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు ,సిబ్బంది ఇంటింటికి వెళ్లి వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి ఇంకించే విధానాలు, ఇంటి వద్ద రూఫ్ టాప్ రెయిన్వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా డ్రై డే-ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా దోమల నివారణ చర్యలను చేపట్టారు. ఇళ్ల పరిసరాల్లో నిల్వ



ఉన్న నీటిని తొలగించడం, నీటి నిల్వ పాత్రలను వారానికి ఒకసారి ఖాళీ చేసి శుభ్రపరచడం, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్లు, పూల కుండీలు మరియు ఇతర నీరు నిల్వ ఉండే వస్తువులను పరిశీలించి శుభ్రం చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి కుటుంబం తమ ఇంటి వద్ద వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని పాటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, మేనేజర్ షేక్ యాకూబ్ పాషా, మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, మెప్మా సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## భూగర్భ జలాలు తగ్గుతున్నాయి

**- వరి పంట తగ్గించండి- తహసీల్దార్ సరిత**

**మునగాల, జూలై 24(జనంసాక్షి):**
భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో రైతులు వరిపంట తగ్గించాలని మునగాల తహసీల్దార్ సరిత రైతులను సూచించారు. శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తిమ్మారెడ్డిగూడెం, కొక్కిరేణి, మాధవరం, వెంకటరామపురం, జగన్నాధపురం, రేపాల గ్రామాలలో ప్రస్తుతం ఎల్నినో ప్రభావం వల్ల పంటలపై జరిగే నష్టాల గురించి రైతులకు తహసీల్దార్ సరిత అవగాహన కల్పించారు. కొక్కిరేణి గ్రామంలో ప్రత్యేక అతిథిగా తహసిల్దార్ సరిత పాల్గొని కాలువలనుండి పంటకు సరిపోయే నీళ్లు వచ్చే అవకాశం లేనందున, వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని, భూగర్భ జలాలు కూడా తగ్గుముఖం పడుతున్నాయని, ప్రస్తుతం బోర్లు, మోటార్లు కూడా భూమిలో నీరు లేకపోవడం వలన సరిగా నడిచే పరిస్థితిలో లేవని, ముందు ముందు ఇంకా ఇబ్బందిలు ఎదురయ్యే అవకాశం ఉందని, రైతులు వరి పంటను సాగు చేయడం వలన నీరు అందక పంట ఎండిపోయి రైతు నష్టపోయే అవకాశం ఉంది కాబట్టి వరి పంట తగ్గించుకోవాలని, వరికి బదులు తక్కువ నీరు అవసరమైన ఆరు తడి పంటలైన కందులు, మినుములు, పెసర్లు, బొబ్బర్లు, ఆముదం, ఉలువలు, కూరగాయలు, జొన్నలు, సజ్జలు తదితర పంటలను వేసుకోవాలని, నీటిని పొదుపు చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు నాగు, సునీత, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, రైతులు పాల్గొన్నారు.



## గుడిపల్లి మండల కేంద్రంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**- గుడిపల్లి సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు,బ్రెడ్డు ప్యాకెట్ల పంపిణీ**

**పి.ఏ.పల్లి/గుడిపల్లి,జూలై 24(జనంసాక్షి):**
గుడిపల్లి మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు బి.ఆర్.ఎస్ జిల్లా మరియు మండల స్థాయి నాయకులతో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసిన అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. వృద్ధులకి అరటి పండ్లు,బ్రెడ్ ప్యాకెట్లు స్థానిక సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిలుకమర్రి సర్పంచ్ అశ్విని రాజేందర్ రెడ్డి,ఉమ్మడి మండల వైస్ ఎంపీపీ అరవపల్లి సరిత నరసింహ,రేటినేని ముత్యం రావు,మునగాల అంజిరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి,సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి,సైదులు,వెంకటయ్య, నాగరాజు,వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో ఫీల్డ్ అసిస్టెంట్ లతో సమీక్ష సమావేశం

**జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి**

నేరేడుచర్ల జూలై 24( జనంసాక్షి): మండల కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి అధ్యక్షతన నేరేడుచర్ల,పాలకీడు మండలాల పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ లతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి సంరక్షణ పనులు,స్వచ్ఛ భారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం,వీబీజీఆర్జీఎస్ కార్యక్రమాల అమలు,పురోగతిని మండలాల వారీగా సమీక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని,పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సమావేశంలో నేరేడుచర్ల,పాలకీడు మండలాల ఎంపీడీఓలు, సోమసుందర్ రెడ్డి, లక్ష్మి, ఎంపీవోలు, నాగరాజు, వీరయ్య,ఏపీఓలు,శేఖర్, రాజు, ఏఆర్ డబ్ల్యూ ఎస్,కార్తీక్,గ్రామ పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## భువనగిరిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తాలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

**భువనగిరి, జూలై 24 (జనం సాక్షి)**
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను భువనగిరి పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధి, యువతకు అవకాశాల కల్పన, ఐటీ రంగ విస్తరణలో కేటీఆర్ చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రజా సేవలో ఆయన మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన..

### రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్న ఏ ఓ అనిల్ కుమార్

**పెన్ పహాడ్, జూలై 24 (జనం సాక్షి) :**
ఎల్ నీ నో ప్రభావం నేపద్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన పెంపొందించేందుకు శుక్రవారం మండల పరిధిలోని నాగుల పహాడ్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఎల్ ని నో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం సాధారణం కంటే తక్కువ నమోదయ్యే అవకాశం ఉన్నందున తక్కువ నీటితో అధిక దిగుబడి నిచ్చే కందులు, జొన్నలు, పెసర, మినుము ,బొబ్బర్లు, వంటి ప్రత్యామ్నాయ పంటలను ఆగస్టు 15వ తేదీ వరకు సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంకరమద్ది నిరంజన్ రెడ్డి, ఏఈఓ మురళి, రైతులు కిరణ్ రెడ్డి ,నారాయణరెడ్డి, పాపిరెడ్డి,నూకల లింగయ్య, జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.



## ఆఫిలియేషన్ లేని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

### ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం అధ్యక్షులు కట్టెల శివ..

**నల్గొండ,జులై 24,(జనం సాక్షి):**
నల్గొండ జిల్లాలో ఆఫిలియేషన్, అవసరమైన అనుమతులు లేకుండా నడుస్తున్న కళాశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దస్రు నాయక్‌కు వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, నల్గొండ జిల్లా రాష్ట్రంలో అతిపెద్ద జిల్లా కావడంతో కొన్ని ప్రైవేట్ కళాశాలలు ఒకే అనుమతితో మూడు నుంచి నాలుగు భవనాల్లో కళాశాలలను నిర్వహిస్తున్నాయని ఆరోపించారు. అలాగే ఫైర్ సేఫ్టీ, ఇతర మౌలిక సదుపాయాలు లేకుండానే కళాశాలలను నడుపుతున్నారని, హాస్టల్ అనుమతులు లేకపోయినా వేలాది మంది విద్యార్థులను హాస్టళ్లలో ఉంచుతున్నారని పేర్కొన్నారు. అదనంగా స్పార్క్ బ్యాచ్ పేరుతో పుస్తకాల పేరిట విద్యార్థుల నుంచి వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలలపై సమగ్ర విచారణ చేపట్టి, అవసరమైతే వాటి గుర్తింపును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండారి శంకర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మాతంగి శ్రీకాంత్, రాష్ట్ర కోఆర్డినేటర్లు కామల్ల నరేష్, బాకీ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో కళ్యాణలక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**భువనగిరి, జూలై 24 (జనంసాక్షి)**
ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి?షాదీ ముబారక్ పథకం కింద మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను భువనగిరిలో శుక్రవారం ఘనంగా పంపిణీ చేశారు. పట్టణంలోని రావి భద్రారెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో భువనగిరి పట్టణంలోని వివిధ వార్డులు, పరిసర గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఆడబిడ్డల వివాహం పేద కుటుంబాలకు ఆర్థిక భారం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ, ఆడబిడ్డల భవిష్యత్తుకు అండగా నిలుస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరవేయడంలో నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, తహసీల్దార్ జగన్, పీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిష్తీ, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, లబ్ధిదారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో వర్షాలు కురవాలని ప్రత్యేక ప్రార్థనలు

**చింతలపాలెం(జనంసాక్షి)**
చింతలపాలెంలోని పంట పొలాల్లో ముస్లిం సోదరులు ఆధ్వర్యంలో వర్షాలు కురిసి రైతుల కష్టాలు తీరాలని శుక్రవా రం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు,యువకులు,పెద్దలు కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతులు సంతోషంగా ఉండాలని ప్రార్థన లు చేశారు. అలాగే ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థన లు చేశారు. ఈ కార్యక్రమంలో మత గురువులు,ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





సూర్యాపేటలో ...నీట్ పేపర్ లీక్ కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దాడులను నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ లో పాల్గొన్న నాయకులు

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**తుంగతుర్తి, జులై 24,(జనం సాక్షి)**



మండల కేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా పార్టీ నాయకులు తెలంగాణ తల్లి చౌరస్తా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ. తెలంగాణ అభివృద్ధికి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు, ఐటీ రంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టడంలో కేటీఆర్ విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ ఎంపీపీ కవితా రాములు గౌడ్ నివాసంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, వెంపటి, కొత్తగూడెం సర్పంచులు తప్పట్ల ఎల్లయ్య,రమేష్, మండల కమిటీ నాయకులు మల్యాల రాములు,గుండగాని దుర్గయ్య,మాజీ సర్పంచులు, యాకు నాయక్, వీరోజి, రాములు, గడ్డం సోమేశ్, సింహాద్రి, రవీందర్ నాయక్,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లారీ ఢీకొని యువకుడు దుర్మరణం



**ఖమ్మం రూరల్, జూలై 24 (జనంసాక్షి )**
ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం ఎక్స్‌రోడ్ వద్ద శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతకాని మండలం నామవరం గ్రామానికి చెందిన వెలమల గోపినాథ్ (25) ఎదులాపురం ఎక్స్‌రోడ్ సమీపంలోని ఓ లారీ షోరూమ్‌లో మెకానిక్ గా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం ఇంటి నుంచి బైక్‌పై ఉద్యోగానికి బయలుదేరిన గోపినాథ్, ఉదయం సుమారు 9 గంటల సమయంలో ఎదులాపురం ఎక్స్‌రోడ్ వద్ద యూటర్న్ తీసుకుంటుండగా, వెనుక నుంచి వచ్చిన జీజే-25 డబ్ల్యూ-9993 నంబర్ గల లారీ అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో గోపినాథ్ రోడ్డుపై పడిపోగా, లారీ అతని మీదుగా వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనను ప్రత్యక్షంగా చూసిన స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపిస్తూ, అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముష్కరాజు తెలిపారు.



### విద్యార్థులకు మద్దతుగా సారపాకలో

## బీఆర్ఎస్ భారీ నిరసన ర్యాలీ

**బూర్గంపహాడ్ జూలై 24 (జనంసాక్షి)**
ఢిల్లీలో విద్యార్థులపై జరుగుతున్న అన్యాయాలకు నిరసనగా బూర్గంపహాడ్ మండలం సారపాక ప్రధాన కూడలిలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. నీట్ పరీక్ష పత్రాల లీకేజీ అంశంపై ఢిల్లీలో జరుగుతున్న విద్యార్థుల నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునే క్రమంలో కేంద్ర ప్రభుత్వం విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం, కర్కశంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ ఈ ర్యాలీ చేపట్టినట్లు నాయకులు తెలిపారు. విద్యార్థులకు సంఘీభావం ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వ తీరును ఖండించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ మండల నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## రాకెట్ శాస్త్రవేత్తకు ఘన సన్మానం..

ఖమ్మం రూరల్, జూలై 24 (జనం సాక్షి )
ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం మాధాపురం గ్రామానికి చెందిన రాకెట్ శాస్త్రవేత్త మోర్తాల నరేందర్ రెడ్డిని ఏదులాపురం మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ తమ్మినేని నవీన్ తేల్దారుపల్లిలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. రైతు కుటుంబంలో జన్మించిన ఆయన కృషి, పట్టుదలతో అంతరిక్ష శాస్త్రవేత్తగా ఎదిగి, భారత అంతరిక్ష రంగంలో 'విక్రమ్-1' (మిషన్ ఆగ్మన్) ప్రయోగ విజయానికి కీలక బృంద సభ్యుడిగా సేవలందించడం పట్ల అభినందనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా ఎదులాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ శాలువాతో నరేందర్ రెడ్డిని సన్మానించి అభినందించారు. ఖమ్మం జిల్లాకు, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన ఆయన విజయాలు యువతకు ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు పాల్గొని నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

## రోడ్డు ప్రమాదంలో భద్రాచలం టెంపుల్ ఇన్స్పెక్టర్ మృతి..

**భద్రాచలం జూలై 24 (జనంసాక్షి)**



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో టెంపుల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రామిరెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. వివరాల ప్రకారం, శుక్రవారం భద్రాచలం నుంచి కూనవరం రహదారిపై ద్విచక్ర వాహనంలో వెళుతుండగా ఎదురుగా వచ్చిన సీఆర్పీఎఫ్ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రామిరెడ్డిని స్థానికులు వెంటనే భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనతో దేవస్థాన సిబ్బంది, సహోద్యోగులు తీవ్రగ్భ్రాంతికి గురయ్యారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉండగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నేటి యువతకు కేటీఆర్ స్ఫూర్తి- బూర్గంపహాడ్‌లో ఘనంగా జన్మదిన వేడుకలు

బూర్గంపహాడ్ జూలై 24 (జనంసాక్షి)
బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించాయి. మండలంలోని సారపాక ప్రధాన కూడలిలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేటీఆర్ నేటి యువతకు స్ఫూర్తిదాయక నాయకుడిగా నిలుస్తున్నారని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.
అనంతరం బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అలాగే 10వ వార్డు సభ్యులు పాటి అశోక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకుడు భూక్యా కృష్ణతో కలిసి మొక్కలు నాటి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీనివాసరావు, బీఆర్టీయూ జిల్లా నాయకులు సానికొమ్ము శంకర్రెడ్డి, దారం కృష్ణారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ యువజన నాయకులు గోనెల నాని, చల్లకోటి



పూర్ణ, సోము లక్ష్మీచైతన్యరెడ్డి, తుపాకుల రవికుమార్, తిరుపతి ఏసోబు, బెజ్జంకి కనకాచారి, కర్రి నాగేశ్వరరావు, బానోతు శ్రీను, మణి, ఖాదర్, సాలయ్య, మోహన్, బొబ్బిలి, మహిళా నాయకురాలు ఎల్లంకి లలిత తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గురుకులాల ఆర్ సి ఓ పై అవినీతి ఆరోపణలు

- **ఉపాధ్యాయులపై వేధింపులు.. అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో ముడుపుల ఆరోపణలు**
- **సమగ్ర విచారణ జరిపించాలి.. కలెక్టర్కు టీఎస్ యుటిఎఫ్ వినతి**

**ఖమ్మం, (జనంసాక్షి) :**



మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ గురుకుల విద్యాలయాల ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ (ఆర్‌సీఓ) రాంబాబుపై అవినీతి, అక్రమాలు, అధికార దుర్వినియోగం, ఉపాధ్యాయుల వేధింపులకు సంబంధించిన తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆయన వ్యవహార శైలిపై సమగ్ర విచారణ జరిపి క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కోరుతూ టీఎస్ యూటీఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర్‌కు వినతిపత్రం సమర్పించింది. ఆర్ సి ఓ రాంబాబు తనకు నచ్చని ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లను లక్ష్యంగా చేసుకుని మానసిక వేధింపులకు గురిచేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఆయన హయాంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ నియామకాల్లో భారీగా డబ్బులు చేతులు మారాయని, ముడుపులు తీసుకుని ఉద్యోగాలు కల్పించారనే ఆరోపణలు చేశారు. గురుకులాల్లో ఉద్యోగులుగా నియమించిన వారిలో కొందరిని తన వ్యక్తిగత వాహనానికి డ్రైవర్లుగా వినియోగించుకున్నారని, తన మాట వినని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలను నిలిపివేస్తూ కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని పేర్కొన్నారు. ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులతో అనుచితంగా ప్రవర్తిస్తూ సెలవు దరఖాస్తులను చించివేయడం, స్టాఫ్ సమావేశాల్లో తన మాట వినకపోతే సస్పెండ్ చేయిస్తానని బెదిరించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అంతేకాకుండా, "నా మీద ఎవరు ఫిర్యాదు చేసినా వారి అంతు చూస్తా.. అవసరమైతే భౌతిక దాడులకు కూడా వెనుకాడను.. నాకు ఉద్యోగం ఒక లెక్క కాదు" అంటూ బహిరంగంగా హెచ్చరిస్తూ ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. లివింగ్స్టన్ అనే ఉపాధ్యాయుడిని వ్యక్తిగతంగా దూషిస్తూ, భౌతిక దాడి చేస్తానని బహిరంగంగా హెచ్చరిస్తున్నారని, దీంతో ఆయనకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాంబాబుపై వచ్చిన అవినీతి, అక్రమాలు, వేధింపుల ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనల ప్రకారం సీనియర్ ప్రిన్సిపాల్‌కు రీజినల్ కోఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. జిల్లా కలెక్టర్ దివాకర్‌కు వినతిపత్రం అందజేసిన వారిలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ రంజాన్, ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు బానోతు రాందాస్, ధర్మసోత్ నాగేశ్వరరావు, ఉద్దండ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

### కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**దమ్మపేట జూలై 24 (జనం సాక్షి):**
దమ్మపేట మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అశ్వరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై నాయకులతో కలిసి కేక్ కట్ చేసి అందరికి తినిపించారు. అనంతరం సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్లకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు దొడ్డ రమేష్,దారా యుగంధర్,దారా మల్లికార్జున రావు,రావుల శ్రీను,అంకథ ఉమా మహేశ్వరరావు, దేవరాలపల్లి అజయ్ కుమార్,జలగం వాసు,అబ్దుల్ జిన్నా,మాజీ ఎంపీపీ సున్నం లలిత,గాజుబోయిన యేసుబాబు,యార్లగడ్డ శ్రీను,సర్పంచ్ యాట్ల రాందాస్,కొమరం సుశీల,తోగర్త అనిత,మాజీ సర్పంచ్ మొగిలి కృష్ణ,వార్డ్ మెంబర్లు దారా రాము,బుడే,కాసిని శ్రీను,రెడ్డిమల్ల నాగయ్య,దండాబత్తుల కాంతారావు,మద్దెల పుల్లారావు,పాశం ప్రసాద్,మండవ సత్య,మోరంపూడి జయ ప్రసాద్,వెలుగోటి మహేష్,సున్నం నరేంద్ర,గణేష్,అశోక్ తదితరులు ఉన్నారు.



# పాండవులకుంటపై కబ్జా నీడ..!

◆అక్రమ బ్లాస్టింగ్‌తో గ్రామంలో భయాందోళన..

◆చెరువును కాపాడాలని రైతుల డిమాండ్..

**ఖమ్మం రూరల్, జూలై 24 (జనంసాక్షి) :** ఖమ్మం రూరల్ మండలం లోని మంగళగూడెం గ్రామంలో పాండవులకుంట చెరువు ఆక్రమణ కోరల్లో చిక్కుకుపోతుందనే ఆరోపణలు గ్రామంలో కలకలం రేపుతున్నాయి. చెరువుకు నీరు చేరే కాల్వను ఆక్రమించడంతో పాటు చెరువు కట్టను సైతం తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్తులు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణలో భాగంగా చెరువు పరిసర ప్రాంతాల్లో భారీ బండరాళ్లను పేలుడు పదార్థాలతో తొలగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ బ్లాస్టింగ్ వల్ల భారీ శబ్దాలు, ప్రకంపనలు ఏర్పడి సమీపంలోని ఇళ్లలో నివసించే ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దశాబ్దాలుగా గ్రామ రైతులకు సాగునీటి ప్రధాన ఆధారంగా ఉన్న పాండవులకుంట ఆక్రమణల కారణంగా నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు కట్ట దెబ్బతింటే వర్షాకాలంలో నీటి నిల్వలు దెబ్బతినడంతో పాటు పరిసర వ్యవసాయ భూములపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని అంటున్నారు. చెరువులు, కాల్వల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నప్పటికీ, ఇలాంటి ఆక్రమణలు కొనసాగడం అధికారుల పర్యవేక్షణపై సందేహాలకు తావిస్తోందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. పాండవులకుంట చెరువు సరిహద్దులను వెంటనే గుర్తించి, ఆక్రమణలు, అక్రమ బ్లాస్టింగ్‌ను అడ్డుకుని చెరువును పరిరక్షించాలని రెవెన్యూ, ఇరిగేషన్, గనుల శాఖ అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టాలని రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.







## డిప్యూటీ సీఎంను కలిసిన బూర్గంపహాడ్ సర్పంచ్ మందా నాగరాజు

**బూర్గంపహాడ్ జూలై 24 (జనంసాక్షి)**
మణుగూరు మండల పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను బూర్గంపహాడ్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మందా నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించి విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు.

## భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్రౌ ఓపెన్ యూనివర్సిటీ పీజీ కోర్సులు ప్రారంభం..

**భద్రాచలం జూలై 24 (జనంసాక్షి)**
భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (లెర్నర్ సపోర్ట్ సెంటర్?039)లో డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (బి ఆర్ ఎ ఒ యు) 2026?27 విద్యా సంవత్సరం నుంచి పీజీ కోర్సులను ప్రారంభించేందుకు అనుమతి లభించింది. ఈ విద్యా సంవత్సరం నుంచి అధ్యయన కేంద్రంలో ఎం.ఏ. ఎకనామిక్స్, ఎం.ఏ. తెలుగు, ఎం.ఏ. ఇంగ్లీష్, ఎం.కామ్ కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పరిసర ప్రాంతాల విద్యార్థులు స్థానికంగానే పీజీ విద్యను అభ్యసించే అవకాశం కలగనుంది. ఉద్యోగులు, గృహిణులు, చదువు మధ్యలో నిలిపివేసిన వారు కూడా ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ఈ కోర్సుల్లో చేరి ఉన్నత విద్యను కొనసాగించవచ్చని అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. జాన్ మిల్టన్, బ్రౌ ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. కిరణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## నీట్ పరీక్షలలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు ఘన నివాళి

పాల్వంచ, జూలై 24, (జనం సాక్షి)
నీట్ పరీక్షల వివాదాలు, పేపర్ లీకులు, పరీక్షా వ్యవస్థలో ఏర్పడిన లోపాల కారణంగా మానసిక వేదనకు గురై ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు నివాళిగా పాల్వంచ కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం కొవ్వొత్తుల ప్రదర్శన (క్యాండిల్‌లైట్ విజిల్) నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో నిర్వహించగా, మహిళా అధ్యక్షురాలు శ్రీమతి పుష్పలత నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా బద్దం మాధవి, స్వర్ణలత, రమ, లావణ్య, మాధవీలత తదితర మహిళా నాయకులు పాల్గొని విద్యార్థులకు ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో బూర్గుల విజయభాస్కరరావు, టిల్లు కంపాటి బ్రదర్స్ మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారు కొవ్వొత్తులు వెలిగించి మృత విద్యార్థుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వక్తలు మాట్లాడుతూ విద్యార్థుల కలలు, తల్లిదండ్రుల ఆశలు, కుటుంబాల భవిష్యత్తు ఏ వ్యవస్థకూ ఆటబొమ్మలు కాదని పేర్కొన్నారు. పేపర్ లీకులు, పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం వంటి ఘటనల వల్ల అమాయక విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడకుండా పరీక్షా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాలని, పేపర్ లీకులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అంబేద్కర్ సేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## రాజపురం బొడ్రాయికి రూ.35 వేల విలువైన మెస్ బహుకరణ

**భక్తుల సౌకర్యార్థం రామేశెట్టి వెంకటేశ్వరావు సేవాభావం**

**గ్రామ రక్షక దేవతకు ప్రత్యేక కానుక.. గ్రామస్తుల ప్రశంసలు**



**అన్నపురెడ్డిపల్లి, జూలై 24 (జనం సాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం రాజపురం గ్రామంలోని గ్రామ రక్షక దేవతగా భావించే బొడ్రాయి (నాభిశిల)కు గ్రామానికి చెందిన ప్రముఖ దాత రామేశెట్టి వెంకటేశ్వరావు రూ.35 వేల విలువైన మెస్ (రక్షణ కవచం)ను బహుకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ పెద్దలు, భక్తుల సమక్షంలో మెస్‌ను బొడ్రాయికి సమర్పించారు.
ఈ సందర్భంగా రామేశెట్టి వెంకటేశ్వరావు మాట్లాడుతూ, గ్రామ నడిబొడ్డున వెలసిన బొడ్రాయి గ్రామ ప్రజలకు రక్షణ కల్పిస్తూ ఎలాంటి అరిష్టాలు సంభవించకుండా కాపాడే గ్రామదేవతగా భక్తులు విశ్వసిస్తారని తెలిపారు. అలాంటి పవిత్ర దేవతకు మెస్ సమర్పించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. బొడ్రాయి వద్దకు వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించే దిశగా తమ వంతు సహకారం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. గ్రామ ఆధ్యాత్మిక సంప్రదాయాలను పరిరక్షిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, భక్తులు రామేశెట్టి వెంకటేశ్వరావును అభినందిస్తూ, ఆయన సేవా భావాన్ని ప్రశంసించారు. బొడ్రాయికి మెస్ బహుకరించడం గ్రామ ఆధ్యాత్మిక విశ్వాసానికి మరింత బలాన్ని చేకూర్చే కార్యక్రమమని పేర్కొన్నారు.

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన బీఆర్ఎస్ నాయకులు

**బూర్గంపహాడ్ జూలై 24 (జనంసాక్షి)**



భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని బూర్గంపహాడ్ మండల కేంద్రంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మొక్కలు నాటి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు కే.వి. రమణ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామపంచాయతీలో నర్సరీలు ఏర్పాటు చేసి, "హరితహారం" కార్యక్రమం ద్వారా ప్రతి ఏడాది వేల సంఖ్యలో మొక్కలు నాటినట్లు గుర్తు చేశారు. తెలంగాణ బాపు, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో రైతుబంధు, రైతు భరోసా, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కాళేశ్వరం ప్రాజెక్టు, కొత్త కలెక్టరేట్లు, మెడికల్ కళాశాలలు, ఒంటరి మహిళలు, వృద్ధులకు సామాజిక పింఛన్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమం శూన్యంగా మారిందని విమర్శించిన ఆయన, తెలంగాణ తిరిగి అభివృద్ధి బాటలో పయనించాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని ప్రజలు ఆశిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇసంపల్లి వెంకటేశ్వర్లు, కే.వి. రమణ, కేసుపాక భూబమ్మ, తోకల శ్రీనివాసరావు, బర్ల సత్యనారాయణ, ఎస్.కె. అబ్దుల్ ఘని, తగర్ష దుర్గాప్రసాద్, గాడిద దామోదర్, కేసుపాక రామకృష్ణ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అర్హులు సర్ లో నమోదు కావాలి

సూర్యాపేట (జనంసాక్షి):
పట్టణంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలుగు వెంకన్న శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని 40వ వార్డు పెన్షనర్స్ భవన్ వద్ద బూత్ కేంద్రం వద్ద ఓటర్ల నమోదు, ఫారాల సేకరణ తీరును సమీక్షించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా, ఎక్కడా లోపాలు లేకుండా అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని అన్నారు. అర్హులైన ప్రతి ఓటరు సర్ లో నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, వార్డు కౌన్సిలర్ కొనతం రాజేష్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, నాయకులు బషీర్, సాయిరాం, పోతు నవీన్, సంపత్, రఫీ, వేల్పుల శివ,నాగేల్లి అరుణ్ కుమార్, అక్కేనపల్లి జానయ్య, మద్దెబోయిన శ్రీనివాస్, పడిదల రవి, నరేందర్ నాయుడు, ఖమ్మంపాటి మధుకర్, దండా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భారజల కర్మాగార ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు కొత్త కార్యవర్గం ఎన్నిక..

### అధ్యక్షుడిగా సీహెచ్ బాలా విజయం..

### ప్రధాన కార్యదర్శిగా రాయల రాజేష్ ఏకగ్రీవం. .

**అశ్వాపురం జులై 24 జనంసాక్షి:**
మణుగూరు భారజల కర్మాగార ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం నిర్వహించగా, శుక్రవారం ఎన్నికల ఫలితాలను విడుదల చేశారు. ఎన్నికల్లో టీఎన్‌టీయూసీ? బీఎంఎస్ కూటమి అభ్యర్థులు కీలక పదవులను కైవసం చేసుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మధమంచి వెంకటేష్, అధ్యక్షుడిగా సీహెచ్ బాలా విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా రాయల రాజేష్, సంయుక్త కార్యదర్శిగా రామ్‌చంద్ర జైస్వాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా సీఐటీయూ?టీఆర్‌టీయూ కూటమి అభ్యర్థి యన్నా సుధీర్ విజయం సాధించగా, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పన్నాలాల్ కుమావత్, కార్యాలయ కార్యదర్శిగా షేక్ హుస్సేన్ అలీ ఎన్నికయ్యారు. సంక్షేమ కార్యదర్శిగా గాదె ఊహశ్రీ, కోశాధికారిగా ఎస్. రాజయ్య విజయం సాధించారు. నూతన కార్యవర్గ సభ్యులను ఉద్యోగులు అభినందించి, ఉద్యోగుల సంక్షేమం, సమస్యల పరిష్కారం, కర్మాగార అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎన్నికైన ప్రతినిధులు ఉద్యోగుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ వారి హక్కుల పరిరక్షణతో పాటు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.



## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

**భద్రాచలం జూలై 24 (జనంసాక్షి)**
భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి వారి నిత్యకల్యాణం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. విశ్వక్సేన అర్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనంను వైదిక బృందం సాంప్రదాయకంగా అత్యంత ఘనంగా నిర్వహించారు.



## సాగర్ మరణం బాధాకరం

### హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక

**భద్రాచలం జూలై 24 (జనంసాక్షి)**
న్యాయవాద వృత్తిలో విద్యాసాగర్ సేవలు వెలకట్టలేని హైకోర్టు న్యాయమూర్తి నగేష్ భీమపాక పేర్కొన్నారు. గురువారం భద్రాచలంలో న్యాయవాది విద్యా సాగర్ దశదిన ఖర్మ కు కుటుంబంతో హాజరయిన జస్టిస్ నగేష్ భీమపాక వారి స్నేహం, గత స్మృతులను గుర్తు చేసుకొని వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. న్యాయవాద వృత్తిని ప్రారంభించిన తొలినాళ్ళలో ప్రముఖ న్యాయవాది రమణారావు వద్ద ఇద్దరం పనిచేశామని, ఇద్దరు కలిసి ప్రతివారం చింతూరు, వెంకటాపురం పలు ప్రాంతాల్లో తిరిగిన సంగతులు, జ్ఞాపకాలను గుర్తు చేసుకొని మిత్రుడు ఇక లేడనేది ఊహించలేక పోతున్నానని, పైకి మాట్లాడుతున్నా గుండెలో ఎంతో భాధగా వుందని, తనతో వున్న అనుబంధాన్ని గుర్తు చేసుకన్నారు. అడ్వకేట్ సాగర్ స్నేహాన్ని, కల్మ షం లేని ఆయన వ్యక్తిత్వాన్ని, మంచితనాన్ని మిత్రులతో పంచుకున్నారు.

## విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన




**భద్రాచలం జూలై 24 (జనంసాక్షి)**
విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన ఆందోళనకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఎన్‌పీడీసీఎల్ ఉద్యోగులంతా శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలం విద్యుత్తు శాఖ డీఈ, జేఏసీ జిల్లా కన్వీనర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులంతా ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. కార్మికులు ఉద్యోగులు ఉద్యోగుల సంఘాలన్నీ ఏకమైనప్పుడే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరిస్తే ఉద్యోగులు మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, అంతా ఒక తాటి పైకి వచ్చి ఉద్యమించి న్యాయమైన హక్కులను పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## రీ చైతన్య టెక్నో స్కూల్లో మాక్ ఎలక్షన్స్ నిర్వహణ

**ఖమ్మం కార్పొరేషన్ జూలై 24 (జనం సాక్షి )**
శ్రీ చైతన్య టెక్నో స్కూల్, మామిళ్లగూడెం బ్రాంచ్‌లో విద్యార్థులకు ప్రజాస్వామ్య ఎన్నికల విధానంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో మాక్ ఎలక్షన్స్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేయడం, ఎన్నికల ప్రచారం నిర్వహించడం, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వంటి ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా అనుభవించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నీరజ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత పౌరసత్వం, నిర్ణయాత్మక నైపుణ్యాలను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపాల్ నీరజ, హై స్కూల్ కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి, డీన్ సరిత, ప్రైమరీ ఇన్‌చార్జ్ కళ్యాణి, పీ.ఈ.టీ. మమత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు



**టేకులపల్లి, జూలై 24(జనంసాక్షి):**
భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, జిల్లా పార్టీ నాయకులు భూక్య దళిసింగ్ నాయక్, టేకులపల్లి సర్పంచ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్ లు పాల్గొని మాట్లాడుతూ కేటీఆర్ తెలంగాణ అభివృద్ధి కి దూరదృష్టితో పనిచేసిన సమర్థ నాయకుడని, యువతకు స్ఫూర్తిగా నిలిచే నాయకత్వాన్ని అందిస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, పారిశ్రామిక అభివృద్ధి, ఐటీ రంగ విస్తరణ లో కేటీఆర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కేటీఆర్ సంపూర్ణ ఆయురారోగ్యాల తో ఆనందంగా దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షిస్తూ భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి తెలంగాణ ప్రజలకు మరింత సేవ చేయాల ని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని టేకులపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు, అదేవిధంగా సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు బానోతు రామానాయక్, బానోత్ కిషన్ నాయక్, మాజీ ఎంపీటీసీ జాలాది అప్పారావు, రాంపురం సర్పంచ్ భర్మవత్ శివకృష్ణ, ఉద్యమకారులు తేజ వత్తు రవి, కుమ్మరి కిరణ్ కుమార్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ఆమెడ రేణుక నాగభూషణం, మాజీ సర్పంచ్ మాలోతు సురేందర్ నాయక్, భానోత్ రవి, ముచ్చ జయరాజు, లక్ పతి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

### సేవా కార్యక్రమాలు చేపట్టిన మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

**కొత్తగూడెం.జనం సాక్షి 24 జులై**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు శుక్రవారం కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా రామవరం పట్టణ కేంద్రంలో మొక్క నాటి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. హేమచంద్రపురంలోని అమ్మ అనాథ శరణాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. అన్నదానం ఏర్పాటు చేసి వారికి స్వయంగా భోజనాలు వడ్డించారు. మాట్లాడుతూ.. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిగ్గదీస్తూ ప్రజాస్వారంగా కేటీఆర్ నిలుస్తున్నారని చెప్పారు. ప్రతి కార్యకర్తకు ధైర్యం, ప్రతి అడుగుకు దిశా నిర్దేశం చేస్తున్నారని తెలిపారు. పేదల ఆకాంక్షలకు అనుగుణంగా నిలిచే నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. జీవితాంతం ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండి తెలంగాణ ప్రజలను వారి ఆకాంక్షలకు అనుగుణంగా నడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిష్ సునీత, మాదాసు పద్మ, పాషా, లచ్చిరాం, షరీఫ్, మనోజ్, పూర్ణ, జగడం కిరణ్, ముద్దంగుల మహేష్, చింతకుంట్ల కేశవ్, జున్నూరు రాజేష్, భరత్, సచిన్, సమీర్, సోహెబ్, షణ్ముఖ సాయి, అమన్, వేణు, ఆసిఫ్, నరేష్, యశ్వంత్, నందిగామ కిరణ్, మహమ్మద్ పాషా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అమ్మ అనాథ శరణాలయ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నీట్ లీకేజీపై ధర్నాలో హుజూర్‌నగర్ బిఆర్ఎస్ నేతలు

## -విద్యార్థులపై దాడిని ఖండించిన బిఆర్ఎస్ నేతలు

**హుజూర్ నగర్, జూలై 24, (జనంసాక్షి) :** ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం పోలీసులతో దాడి చేయించడాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద సంఘీభావ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, మాజీ డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, నేరేడుచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ చందా విజయ్ బాబు, హుజూర్‌నగర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, నేరేడుచర్ల మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆరిబండి సురేష్, గడ్డిపల్లి సర్పంచ్ మాశెట్టి శ్రీహరి, కౌన్సిలర్ హుస్సేన్, మల్లేపల్లి నర్సింహారావు, వీరమల్ల సుందరయ్య, పిచ్చిరెడ్డి, చింతల సతీష్ తదితరులు పాల్గొన్నారు.






### శాకంబరీ దేవిగా దర్శనమిచ్చిన వాసవి మాత

**సూర్యాపేట (జనంసాక్షి):** సకాలంలో వర్షాలు పడి సమృద్ధిగా పంటలు పండి కరువు లేకుండా ప్రజలు సంతోషంగా ఉండాలని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శాకంబరి ఉత్సవం నిర్వహించినట్లు వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు సింగిరికొండ సురేందర్, ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని పలు రకాల కూరగాయలతో అలంకరణ చేశారు. అమ్మవారిని శాకంబరీ దేవిగా అలంకరణ చేయడంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణు సహస్రనామ పారాయణం, లలితా సహస్రనామ పారాయణం, వాసవి మాత పారాయణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కోశాధికారి పోలా రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు సింగిరికొండ రవీందర్, గుండా శ్రీధర్, సహాయ కార్యదర్శి తల్లాడ సోమయ్య, పసుపర్తి కృష్ణమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్య సేవలతో ప్రజల మన్ననలు పొందాలి

**సూర్యాపేట (జనంసాక్షి):** ప్రజలకు నాణ్యమైన వైద్య నిర్ధారణ సేవలను అందుబాటు ధరల్లో అందిస్తూ రాయల్ స్కానింగ్ సెంటర్ వారు వినియోగదారుల మన్ననలు పొందాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యా నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ స్కానింగ్ సెంటర్‌ను వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ వైద్య రంగంలో సకాలంలో, కచ్చితమైన వ్యాధి నిర్ధారణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్కానింగ్, డయాగ్నస్టిక్ సేవలు సూర్యాపేట ప్రజలకు మరింత చేరువ కావడం అభినందనీయమన్నారు. వైద్య సేవలను కేవలం వ్యాపార కోణంలో కాకుండా సేవా దృక్పథంతో అందించాలని, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా నాణ్యమైన సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. రోగులతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, నమ్మకమైన సేవల ద్వారా ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకోవాలని అన్నారు. రాయల్ స్కానింగ్ సెంటర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నాణ్యత, నమ్మకం, సేవా దృక్పథమే సంస్థకు మంచి పేరు తీసుకొస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీఉల్లా, కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, నిర్వాహకులు కడియం సుధాకర్, గణేష్, పలువురు ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గిరిజన గురుకులాల్లో స్పాట్ అడ్మిషన్లు

నల్లగొండ, జూలై 24,(జనం సాక్షి): ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో 2026?27 విద్యా సంవత్సరానికి మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం జూలై 27, 2026న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు నల్లగొండ రీజియన్ ప్రాంతీయ సమన్వయాధికారి బి. జాను నాయక్ తెలిపారు. ఈ స్పాట్ కౌన్సిలింగ్ మిర్యాలగూడలోని అవంతిపురం తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (బాలుర)లో నిర్వహించబడుతుంది. ఇంటర్మీడియట్‌తో పాటు 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు గిరిజన బాలురు, బాలికలకు మిగిలి ఉన్న సీట్లను ఈ కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయనున్నారు. స్పాట్ అడ్మిషన్‌కు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 10 గంటల నుంచి తమకు సంబంధించిన అన్ని అసలు ధృవీకరణ పత్రాలతో కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని అధికారులు సూచించారు. అర్హత కలిగిన గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రాంతీయ సమన్వయాధికారి బి. జాను నాయక్ కోరారు.

# విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం:ఎంపీడీవో

వలిగొండ, జూలై 24( జనం సాక్షి ) విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ఎంపీడీవో జలంధర్ రెడ్డి అన్నారు. టి.ఎస్.యూ.పి.ఎస్. పాఠశాలల ఉపాధ్యాయులకు మూడు రోజుల ఫౌండేషనల్ లెర్నింగ్ న్యూమరసీ రిమిడియేషన్ శిక్షణా కార్యక్రమం వలిగొండ లో ప్రారంభం అయినది. విద్యార్థుల తెలుగు, ఆంగ్లం, గణిత సబ్జెక్టుల్లో అభ్యాస సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచడం, ప్రాథమిక అభ్యాస నైపుణ్యాలను బలోపేతం చేయడం లక్ష్యంగా మండలంలోనిటి.ఎస్.యూ.పి.ఎస్. పాఠశాలల ఉపాధ్యాయులందరికీ మూడు రోజుల ఎఫ్.ఎల్.ఎన్. రిమిడియేషన్ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ శిక్షణా కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీ భాస్కర్ కోర్స్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. శిక్షణలో భాగంగా అల్లకుంట శ్రీనివాస్ , వై.వి.ఎన్. రెడ్డి , కృష్ణమూర్తి , రమేష్ వనరుల వ్యక్తులుగా పాల్గొని తెలుగు, ఆంగ్లం, గణిత బోధనలో అనుసరించాల్సిన సమర్థవంతమైన బోధనా పద్ధతులు, రిమిడియేషన్ వ్యూహాలు, విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచే కార్యాచరణపై ఉపాధ్యాయులకు శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి మండల తహసీల్దార్ దశరథ నాయక్ హాజరై ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, ఈ శిక్షణ ద్వారా బోధనా నైపుణ్యాలు మరింత మెరుగుపడి విద్యార్థుల అభ్యాస స్థాయిలు గణనీయంగా పెరుగుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మూడు రోజుల శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు ఆధునిక బోధనా విధానాలు, విద్యార్థుల అభ్యాస లోపాలను గుర్తించి వాటిని అధిగమించే రిమిడియేషన్ పద్ధతులను అవగాహన చేసుకొని, పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని మరింత పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని



నిర్వాహకులు తెలిపారు.

### డిగ్రీ స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేట (జనంసాక్షి): సూర్యాపేట జిల్లా కేంద్రానికి సమీపంలో గల బాలెంలలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2026?27 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థినుల కోసం డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నీల శుక్రవారం తెలిపారు. తమ కళాశాలలో బీఏ (హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్), బీకాం (జనరల్), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బీఎస్సీ (మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ), బీఎస్సీ (మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, డేటా సైన్స్), బీఎస్సీ (బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ), బీఎస్సీ (మైక్రోబయాలజీ, జువాలజీ, కెమిస్ట్రీ) కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన అర్హత గల ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థినులు సంబంధిత ధ్రువపత్రాలతో నేటి నుండి ఈ నెల 26వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కళాశాలలో నిర్వహించే స్పాట్ అడ్మిషన్లకు హాజరై ప్రవేశం పొందవచ్చన్నారు. ప్రవేశాలకు అవసరమైన ధ్రువపత్రాలు: ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్, ఎస్ఎస్‌సీ మెమో, ఇంటర్మీడియట్ షార్ట్ మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఐదు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, దోస్త్ ఐడీ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. ఆసక్తి గల విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే స్పాట్ అడ్మిషన్ పొందాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 79950 10681లో సంప్రదించవచ్చని తెలిపారు.



# నీట్ పేపర్ లీకేజ్ ని ప్రశ్నిస్తున్న విద్యార్థుల పై కేంద్ర ప్రభుత్వం దాడిని ఖండించండి

### పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.విజయ్, జె.గణేష్, ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి కిషోర్




**టేకులపల్లి,జూలై 24(జనంసాక్షి):** నీట్ పేపర్ లీకేజీలను ప్రశ్నిస్తున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం పోలీసులతో అత్యంత దారుణంగా దాడులు నిర్వహించటం దారుణమని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి విజయ్, జె గణేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కదుదుల కిషోర్ లు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం కొత్తగూడెం, ఇల్లెందు ప్రధాన రహదారిపై టేకులపల్లి మండల కేంద్రంలో నీట్ పేపర్ లీకేజ్ ని నిరసిస్తూ విద్యార్థి సంఘాలు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని నీటి విద్యార్థులు విద్యాసంఘాల నాయకులు దేశ రాజధాని జంతర్మంతర్లో శాంతియుతంగా నిరసన తెలుపుతూ ఉన్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అప్ర జాస్వామిక పద్ధతుల్లో విద్యార్థులపై పాషవికంగా లాటి చార్జ్ చేసి టియర్ గ్యాస్ ప్రయోగించి విద్యార్థు లపై దాడులు చేయించిన స్థితి బిజెపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఎక్కడైనా పేపర్ లీకేజ్ అయింది అంటే దానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి కానీ, భారతదేశంలో పేపర్ లీకేజ్ అయిందని ఆ దోషులను శిక్షించాలని పార్లమెంటు దగ్గర మోరపెట్టుకుంటున్న విద్యార్థులపై మోడీ అమిత్ షా లు చేస్తున్న దాడులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయన్నారు.బిజెపి ప్రభుత్వం నీట్ పేపర్ లీకేజీ లో వాళ్ళ తప్పులుబయటపడతాయని విద్యార్థులు చేస్తున్న ఉద్యమానికి మతం రంగు పులుమాలని చూస్తుందన్నారు. ఇప్పటికైనా నీట్ విద్యార్థులకు అండగా నిలబడి దానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను తక్షణమే భర్త రఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు ఉప్పెనల ఎగిసిపడతాయని వారు హెచ్చరించారు. ఆ పరిస్థితిని తెచ్చుకోవద్దని భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని తక్షణమే విద్యార్థులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు మండల అధ్యక్షులు రాజేశ్వరి, ఉష, దీపిక, లోకేష్,భార్గవ్, ఎస్ఎఫ్ఐ నాయకులు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బూర్గంపహాడ్ సీహెచ్‌సీకి నూతన మెడికల్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ జి. ప్రసాద్

### డాక్టర్ ఎం. ముక్కంటేశ్వర్ రావుకు వీడ్కోలు..

### నూతన అధికారికి ఘన స్వాగతం



**బూర్గంపహాడ్ జూలై 24 (జనంసాక్షి)** బూర్గంపహాడ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) నూతన మెడికల్ సూపరింటెండెంట్‌గా మత్తు వైద్య నిపుణులు డాక్టర్ జి. ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గత రెండేళ్లుగా బూర్గంపహాడ్ సీహెచ్‌సీ మెడికల్ సూపరింటెండెంట్‌గా సమర్థవంతంగా సేవలందించిన డాక్టర్ ఎం. ముక్కంటేశ్వర్ రావు రీడిప్లాయ్‌మెంట్‌లో భాగంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పాల్వంచకు బదిలీ అయ్యారు. వారి స్థానంలో డాక్టర్ జి. ప్రసాద్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ ఎం. ముక్కంటేశ్వర్ రావు అందించిన విశిష్ట సేవలను కొనియాడుతూ వారికి ఘనంగా వీడ్కోలు పలికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి. ప్రసాద్‌కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ జి. ప్రసాద్ నాయకత్వంలో బూర్గంపహాడ్ సీహెచ్‌సీలో ప్రజలకు మరింత నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆసుపత్రి సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఫీజు బకాయి, బిజెపి లడాయి

### తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి:జెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**లక్ష్మీదేవిపల్లి మండలం జనం సాక్షి 24 జూలై** యువ మోర్చా మరియు మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఫీజు రియంబర్స్మెంట్ పై మరియు స్కాలర్షిప్ల సమస్యల పై జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి అధ్యక్షతన ప్రెస్ మీట్ నిర్వహించారు . ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవిపల్లి లో బిజెపి జిల్లా కార్యాలయంలో ఫీజు బకాయి బిజెపి లడాయి పోస్టర్ను రిలీజ్ చేయడం జరిగింది అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం 40లక్షల మంది విద్యార్థులకు రావాల్సిన 15 వేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను కాలంలో కాలేజీల యాజమాన్యానికి చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, లేదంటే విడతలవారీగా ఉద్యమాలు చేస్తామని డిమాండ్ చేశారు. పర్యటనలు, పోటీలకు ఉన్న నిధులు విద్యార్థులకు ఎందుకు లేవని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు ధ్రువపత్రాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. మొత్తం రూ. 15వేల కోట్ల బకాయిలు ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్, జిల్లా కార్యదర్శి పుణ్య నాయక్, మీడియా కన్వీనర్ రామారావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు జుజ్జూరు మోహనకృష్ణ, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాకేష్ బాబు, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షురాలు స్వాతి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు జటంగి కృష్ణ, చుంచుపల్లి మండలాధ్యక్షుడు బలగం శ్రీధర్, లక్ష్మీదేవి పల్లి మండలాధ్యక్షుడు నవీన్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు రాపాక రమేష్, బీజేవైఎం సభ్యులు మిట్టపల్లి శ్రీను, ముత్యాల వంశీ, మంగీలాల్, గడ్డం అజయ్ కుమార్, బాలసాని శివమణి, నాంపల్లి రేష్వంత్, తదితరులు పాల్గొన్నారు..



# అశ్వాపురం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ 50 వ జన్మదిన వేడుకలు..

**అశ్వాపురం జూలై 24 జనంసాక్షి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పినపాక మాజీ శాసన సభ్యుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ 50 వ జన్మదిన సందర్భంగా అశ్వాపురం మండల కేంద్రంలో ఉన్నటువంటి వృద్ధాశ్రమంలో శుక్రవారం వృద్ధులకు పాలు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసి అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా కేటీఆర్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండలం బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,సీనియర్ నాయకులు,జాలే రామకృష్ణారెడ్డి,కొల్లు మల్లారెడ్డి,ఈదర సత్యనారాయణ,దైదా నారాయణరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,నేలపట్ల సత్యనారాయణ రెడ్డి,చిలక వెంకటరమయ్య,మండల యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ,గొల్లగూడెం సర్పంచ్ కోండ్రు సోమయ్య,కల్యాణపురం సర్పంచ్ లకావత్ రామారావు,నెల్లిపాక సర్పంచ్ మండ్రు రామకృష్ణ,ఆనందాపురం సర్పంచ్ ముర్రం సమయ్య,ఉప సర్పంచ్ లు చల్లా రాజేష్(మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు),గాడిద మహేష్,నాయకులు,గుంపెనా శ్రీను,గొర్రెముచ్చు వెంకటరమణ,కడారి వేణు,మందా హుస్సేన్,నజీర్ సోను,శెట్టిపల్లి శేఖర్,మురికిపూడి అశోక్,నరేష్,పవన్,తదితర యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటీఆర్ పుట్టినరోజు వేడుకలకు

# రక్తదానం చేసిన యువత

### కోటగిరి యువసేన ఆధ్వర్యంలో 20 మంది రక్తదానం



**పెనుబల్లి, జూలై 24(జనం సాక్షి )** బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే టి ఆర్ పుట్టినరోజు సందర్భంగా పెనుబల్లి గ్రామానికి చెందిన కోటగిరి యువసేన ఆధ్వర్యంలో 20 మంది యువకులు రక్తదానాన్ని చేశారు. శుక్రవారం సత్తుపల్లి లో జరిగిన కేటీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుబల్లిమాజీ ఎంపిటిసి మండల బిఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్ బాబు పిలుపుమేరకు పెనుబల్లి కోటగిరి యువసేన ఆధ్వర్యంలో పెనుబల్లి గ్రామానికి చెందిన 20 మంది యువకులు మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానాన్ని చేశారు. ఈ సందర్భంగా కోటగిరి యువ సేనకు సుధాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు. కార్యక్రమం లో పెనుబల్లి మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, కోటగిరి సుధాకర్ బాబు, మాజీ జెడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, పెనుబల్లి గ్రామ సర్పంచ్ బాణోత్ పాపలక్ష్మి, మాజీ సర్పంచ్ తావు, మల్లెల సతీష్, పొట్లపల్లి నాగప్రసాద్, చీపి లక్ష్మారావు, ఉబ్బన కోటి, గాదం బాబు, గోదా రాంబాబు, సయ్యద్ జానీ, మద్దెల సురేష్, షేక్ అజీజ్, షేక్ జానీ,రామాల సాయి, బాలాజీ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### - భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ..

**భద్రాచలం జూలై 24 (జనంసాక్షి)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు 50వ జన్మదిన సందర్భంగా భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. భద్రాచలం నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావులపల్లి రాంప్రసాద్, నియోజకవర్గ నాయకుడు మానె రామకృష్ణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి పట్ల కేటీఆర్ చూపుతున్న అంకితభావం యువతకు ఆదర్శమని కొనియాడారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఆసుపత్రికి అవసరమైన వైద్య సిబ్బంది, పడకలు, వైద్య పరికరాలు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.



# స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు

**ఖమ్మం, (జనంసాక్షి) :**
స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో సూర్య రిసార్ట్‌లో నిర్వహించిన విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఐఐటీ గౌహతి ప్రొఫెసర్లు డా. రాజ్‌కుమార్, డా. శిరీష ముఖ్య అతిథులుగా హాజరై, కళాశాల డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్లు డా. రాజ్‌కుమార్, డా. శిరీష మాట్లాడుతూ, ఖమ్మంలోని స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. జేఈఈ మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో విజయాన్ని లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావం, ధృడ సంకల్పం, నిరంతర సాధన, జిజ్ఞాస, స్థిరత్వం, వినయం, కృతజ్ఞత వంటి లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. ప్రస్తుత యువతకు సోషల్ మీడియా ఒక పెద్ద సవాలుగా మారిందని, దానికి వీలైనంత దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. గ్రూప్ స్టడీస్ చేయడం, చదివిన విషయాలను ఇతరులతో చర్చించడం వల్ల అవి ఎక్కువకాలం గుర్తుంటాయని తెలిపారు. అలాగే మహనీయుల జీవిత చరిత్రలను చదివి స్ఫూర్తి పొందాలని, ఒత్తిడిని అధిగమిస్తూ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కళాశాలలోని అనుభవజ్ఞులైన జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ ఫ్యాకల్టీ బోధనలను శ్రద్ధగా వింటూ నిరంతర సాధన చేస్తే తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఐఐటీలో ప్రవేశం సాధించడం సాధ్యమవుతుందని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ఐఐటీ గౌహతిలో ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న తమను ఆహ్వానించి విద్యార్థులకు పరిచయం చేసి వారిలో స్ఫూర్తిని నింపే అవకాశం కల్పించిన స్టెమ్‌స్పార్క్ మేనేజ్‌మెంట్, ముఖ్యంగా డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావును వారు అభినందించారు. కళాశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ, స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్‌ను 2024?25 విద్యా సంవత్సరంలో జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్‌లో ఉత్తమ ఫలితాలు సాధించే లక్ష్యంతో స్థాపించామని తెలిపారు. తొలి ప్రయత్నంలోనే అధిక సంఖ్యలో విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందడంతో పాటు, ఈఏపీసెట్‌లో రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించి ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలల్లో సీట్లు పొందారని చెప్పారు. భవిష్యత్తులో ప్రతి విద్యార్థి ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీల్లో ప్రవేశం సాధించేలా అనుభవజ్ఞులైన జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ అధ్యాపకులతో ప్రణాళికాబద్ధంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రుల ఆశలకు, విద్యార్థుల లక్ష్యాలకు అనుగుణంగా నిరంతరం కృషి చేస్తున్నామనే విషయానికి తమ విద్యార్థులు సాధించిన విజయాలే నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.





## ఘనంగా రావికంపాడులో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**చంద్రుగొండ, జూలై 24 (జనం సాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ఐటీ శాఖ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొదుమూరి జనార్దన్‌రావు, , జిల్లా నాయకులు భూపతి రమేష్,కుక్కల రంగయ్య, ఇమ్మడి ముతేశ్వరావు, భూపతి శ్రీనివాసరావు, గాలం రవి, మంద అనిల్‌తో పాటు గ్రామ, యువజన నాయకులు మరియు పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**ములకలపల్లి, జూలై 25 జనంసాక్షి :**
తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ములకలపల్లి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోరంపూడి అప్పారావు మాట్లాడుతూ కేటీఆర్ గొప్ప నాయకుడని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లి ప్రజాసేవలో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తాండ్ర రాంబాబు, భారత్ రాంబాబు, మాజీ ఎంపీపీ మట్ల నాగమణి , సర్పంచ్లు, కార్యకర్తలు, యువజన విభాగం ప్రతినిధులు, కేటీఆర్ అభిమానులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలి..

**ములకలపల్లి జూలై25 జనం సాక్షి :**
కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విద్యా శాఖ మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ముదిగొండ ప్రశాంత్ డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలను నిరసిస్తూ శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన విద్యా సంస్థల బంద్ లో బాగంగా మండల కేంద్రము ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల బంద్ విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ముదిగొండ ప్రశాంత్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ విద్యా రంగం పెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని అన్నారు. దేశ విద్యార్థులు ఎంతో ఆకాంక్షతో డాక్టర్లు అవ్వాలని నీట్ ప్రవేశ పరీక్ష రాస్తే ఆ పేపర్ ను లీక్ చేసి విద్యార్థుల భవిష్యత్తు ను గందరగోళం చేసారని అన్నారు. నీట్ పేపర్ లికేజీ అయి రోజులు గడుస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం నేటికి నోరు మెదపకపోవడం సరైంది కాదన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేంతవరకు మా పోరాటం ఆగదని హెచ్చరించారు. నీట్ పేపర్ పరీక్ష పేపర్ లీక్ అయి దేశ వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, ఆ విద్యార్థుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అందుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వ అసమర్థ పాలన చూస్తే సిగ్గు గా ఉందని అన్నారు. ఎన్ టిఏను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలోని విద్యార్థులు,యువత పై జరిగిన దాడులను పారదర్శకంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వీబిఎస్ఏ బిల్లు ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ పరిపాలన లో ఇప్పటికీ 152 సార్లు పరీక్ష పేపర్లు దేశ వ్యాప్తంగా లీక్ అయ్యిందని ఇంత దుర్మార్గమైన పరిపాలన ఎక్కడ ఉండదని తెలిపారు. ఇది కేవలం అసమర్థతే కాదు దేశ విద్యార్థుల భవిష్యత్తు పై జరిగిన ఒక పెద్ద వ్యవస్థీకృత దాడి నిజంగా అత్యంత సిగ్గు చేటునని విమర్శించారు. విద్యార్థులపై పోలీసుల అక్రమ దాడులు తక్షణమే అపాకపోతే దేశ యువత ఢిల్లీ నడి బొడ్డున కదం తొక్కుతారని అన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేస్తాడా లేదా ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేస్తారా తెల్పుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నాగచైతన్య, సంజయ్, శేఖర్,శరత్ కుమార్, గోపిక, అక్షర, ఏఐఎస్ఎఫ్ నాయకులు నిఖిల్ తేజ,శ్రీ హర్ష, అఖిల్, చిన్ని, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రుపాలెం మండల బీజేపీ అధ్యక్షుడిగా అనుమోలు సురేష్

**ఎర్రుపాలెం, జూలై 24 (జనంసాక్షి):**
ఎర్రుపాలెం మండల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధ్యక్షుడిగా భీమవరం గ్రామానికి చెందిన అనుమోలు సురేష్ నియమితులయ్యారు. బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు నారపరాజు రామచంద్రరాజు ఆదేశాల మేరకు బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు శుక్రవారం ప్రకటించారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, మండలంలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు అనుమోలు సురేష్ సేవలు ఉపయోగపడతాయని జిల్లా అధ్యక్షుడు తెలిపారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపిన అనుమోలు సురేష్, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటు మండలంలో పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని అన్నారు.ఈ సందర్భంగా మధిర ఇంచార్జ్ ఏలూరి నాగేశ్వరరావు, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు నూతక్కి నరసింహారావు, మాజీ మండల అధ్యక్షుడు కొమ్మినేని కృష్ణారావు, మండల నాయకులు పుప్పాల చంద్రమౌళి, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, గరికపాటి పురుషోత్తం, దేవరకొండ కోటేశ్వరరావు,నాయకులు, కార్యకర్తలు అనుమోలు సురేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



## కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

**టేకులపల్లి, జూలై 24(జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో టేకులపల్లి మండలంలోని గంగారం గ్రామంలో ఎల్‌నినో ప్రభావం ? ప్రత్యామ్నాయ పంట ప్రణాళికపై రైతులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మొక్కజొన్న, పత్తి పంటల్లో నిర్ధారణ క్షేత్ర సందర్శనతో పాటు ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ (కాంటింజెన్సీ) పంట ప్రణాళికపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త ఒ హెడ్ డా. టి. భరత్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల వల్ల వ్యవసాయ రంగంపై కలిగే ప్రభావాలను వివరించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అనుసరించాల్సిన ప్రత్యామ్నా య పంట ప్రణాళికలు, పంటల ఎంపిక, సాగు యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం మొక్కజొన్న, పత్తి పొలాలను సందర్శించి పంటల పరిస్థితిని పరిశీలించారు. మొక్కజొన్న పంటలో ఫాల్ ఆర్మీవార్మ్ ఉధృతి, కలుపు మొక్కల సమస్యను గుర్తించారు. అలాగే పత్తి పంటలో రసం పీల్చే పురుగుల (సకింగ్ పెస్ట్స్) ఉధృతి కనిపించింది. వీటి సమర్థవంతమైన నివారణకు అనువైన పురుగు మందులు, కలుపు నివారణ మందులు, సమగ్ర పంట సంరక్షణ చర్యలపై రైతులకు సాంకేతిక సూచనలు అందించారు.ఈ సందర్భంగా రైతులకు మొక్కజొన్న పంటకు అవసరమైన కలుపు నివారణ మందులు (హెర్బిసైడ్లు), అలాగే సమగ్ర పురుగు నిర్వహణ (ఎఖఓ)లో భాగంగా నీలం, పసుపు రంగు స్టిక్కీ ట్రాప్‌లు పంపిణీ చేశారు. వీటి వినియోగం ద్వారా పురుగుల ఉధృతిని ప్రారంభ దశలోనే గుర్తించి, సమర్థవంతంగా నియంత్రించవచ్చని శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు.





# అశ్వాపురం కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు బహిర్గతం..

◆ సోషల్ మీడియా వేదికగా నేతల పరస్పర విమర్శలు.. ◆ బ్రహ్మయ్య వర్గం అసంతృప్తి.. పార్టీ కార్యక్రమాలకు దూరం.. ◆ వర్గపోరుతో పార్టీ భవిష్యత్తుపై కార్యకర్తల్లో ఆందోళన.. ◆ పొంగులేటి చొరవతో విభేదాలకు ముగింపు పలకాలన్న డిమాండ్.. ◆ పార్టీకి కష్టపడ్డ నాయకులకు సముచిత గుర్తింపు ఇవ్వాలని కార్యకర్తల విజ్ఞప్తి.. ఐక్యతే విజయానికి మార్గమంటున్న రాజకీయ విశ్లేషకులు.. ◆ అశ్వాపురం కాంగ్రెస్‌లో కోల్డ్ వార్.. వర్గపోరుకు ఫుల్‌స్టాప్ ఎప్పుడు?

**అశ్వాపురం జులై 24 జనంసాక్షి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు రోజురోజుకూ బహిర్గతమవుతున్నాయనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఒకే పార్టీలో కొనసాగుతున్న నాయకులు సోషల్ మీడియా వేదికగా పరస్పరం విమర్శలు, ఆరోపణలు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ పరిణామాలు పార్టీ ఐక్యతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని స్థానిక రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం మండలంలోని నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును గెలిపించడంలో కీలక పాత్ర పోషించారు. అయితే ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా, పార్టీకి సేవలందించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్యకు తగిన గుర్తింపు, సముచిత స్థానం దక్కలేదనే అసంతృప్తి ఆయన వర్గీయుల్లో వ్యక్తమవుతోందని ప్రచారం జరుగుతోంది. ఇటీవల జిల్లా కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షుల నియామకాల్లో అశ్వాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఓరుగంటి రమేష్ బాబును ప్రకటించిన తర్వాత అంతర్గత విభేదాలు మరింత బహిర్గతమైనట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. రాష్ట్ర మంత్రులు, అధికారులు పాల్గొనే పలు





కార్యక్రమాలకు బ్రహ్మయ్య వర్గీయులు దూరంగా ఉండటం కూడా చర్చనీయాంశంగా మారింది. ఈ పరిస్థితులు ప్రతిపక్ష పార్టీలకు రాజకీయ అవకాశంగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు. అసంతృప్తితో ఉన్న క్యాడర్‌ను ఆకర్షించేందుకు ప్రత్యర్థి పార్టీలు ప్రయత్నించే అవకాశాన్ని కొట్టిపారేయలేమని వారు విశ్లేషిస్తున్నారు. పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు డీసీసీ, టీపీసీసీ స్థాయిలో తగిన గుర్తింపు కల్పించి, పార్టీ లేదా ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇస్తే అసంతృప్తి తగ్గి పార్టీ మరింత బలోపేతం అవుతుందని రాజకీయ పరిశీలకులు సూచిస్తున్నారు. అశ్వాపురం కాంగ్రెస్‌లో కొనసాగుతున్న వర్గపోరుకు ముగింపు పలికేలా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చొరవ తీసుకుని ఇరు వర్గాలను ఒకే వేదికపైకి తీసుకురావాలని స్థానిక నాయకులు, కార్యకర్తలు కోరు తున్నారు. నాయకత్వ శూన్యతకు తెరదించి సమిష్టి నాయకత్వంతో పార్టీని ముందుకు నడిపించాలని వారు అభిప్రాయ పడుతున్నారు. మరోవైపు, పార్టీ నాయకులు పదవుల కంటే ప్రజా సమస్యలు, సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించాలని సామాన్య కార్యకర్తలు కోరు తున్నారు. అంతర్గత విభేదాలను పక్కనపెట్టి ఐక్యంగా పనిచేస్తేనే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రయోజనం చేకూరుతుందని వారు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా, పార్టీకి నిబద్ధతతో సేవ చేసిన వారికి తగిన గుర్తింపు, న్యాయం చేస్తామని కాంగ్రెస్ అధిష్టానం పలుమార్లు ప్రకటించిన నేపథ్యంలో అశ్వాపురం మండలంలో కొనసాగుతున్న ఈ కోల్డ్‌వార్‌పై టీపీసీసీ, డీసీసీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటాయన్నది ఆసక్తికరంగా మారింది.



## కూసుమంచి లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుక..

**కూసుమంచి, జూలై - 24 (జనంసాక్షి ) :**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు 50వ జన్మదిన వేడుక కూసుమంచి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కూసుమంచి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి బాణసంచా కాల్చుతూ సంబరాలు నిర్వహించారు, పార్టీ నాయకులు కార్యకర్తలు కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్ష , కార్యదర్శులు వేముల వీరయ్య , మహమ్మద్ ఆసిఫ్ పాషా మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి, పారిశ్రామిక రంగ విస్తరణ, ఐటీ ప్రగతి మరియు యువతకు ఉపాధి కల్పనలో కేటీఆర్ అందించిన సేవలు చిరస్మరణీయమనీ, ప్రపంచస్థాయి ఐటీ కంపెనీలు హైదరాబాద్ కి తీసుకు వచ్చిన ఘనత కేటీఆర్ దే అన్నారు, సుస్థిర పాలన, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ దేశవ్యాప్తంగా యువ నాయకులకు ఆయన ఆదర్శంగా నిలిచారన్నారు. గులాబీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో, కేటీఆర్ మార్గదర్శకంలో బీఆర్ఎస్ పార్టీ రాబోయే రోజుల్లో మరిన్ని ఘన విజయాలు సాధిస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మల్లిడి వెంకటేశ్వరరావు, , కాసాని సైదులు, మహేష్ నాయక్, కిషన్ నాయక్, బానోత్ శ్రీను నాయక్, నాగు నాయక్, కుంభం కిరణ్ రెడ్డి, రాయబారపు రమేష్, కొవ్వూరి పాపిరెడ్డి , బుచ్చిబాబు,వీరన్న, శంకర్, గండు రామన్న, వడిత్యా రాజేష్ , సంద్ర బజార్, ప్రభాకర్ రెడ్డి,రామ్మూర్తి, భారీ రమేష్ యాదవ్, నల్లగాటి నాగయ్య, మక్కపల్లి రామకృష్ణ, ఆదేపు సతీష్, ఉదయ్ ,దామల్ల ఉపేందర్, ఆదేపు వెంకటేష్, సైదులు,రవి, జానయ్య, ఓర్సు వెంకన్న, సైదిబాద్, అనిల్ కుమార్, మరియు పార్టీ కార్యకర్తలు, కేటీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెంట్లంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

◆ ఢిల్లీలో విద్యార్థులపై దాడికి నిరసన
◆ పెంట్లం జంక్షన్లో బీఆర్ఎస్ భారీ మానవహారం, దీక్ష
◆ కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు డిమాండ్

**అన్నపురెడ్డిపల్లి, జూలై 24 (జనంసాక్షి)**
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు పెంట్లం గ్రామంలో సర్పంచ్ కారం శివ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెంట్లం గ్రామ పంచాయతీ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ ముఖ్య అతిథులుగా పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేస్తూ కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఢిల్లీలో విద్యార్థుల ఆందోళనలపై జరిగిన లాఠీచార్జ్‌ను ఖండిస్తూ పార్టీ ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లు ధరించి భారీ మానవహారం, నిరసన దీక్ష నిర్వహించారు. విద్యార్థులకు సంఘీభావం ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యబద్ధంగా తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఘటనకు బాధ్యత వహిస్తూ సంబంధిత కేంద్ర మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వేముల హరీష్, మామిళ్లపల్లి లక్ష్మణరావు, సన్నేపల్లి సుధాకర్, అయిలూరి కృష్ణారెడ్డి, కారం శివ, తేజావత్ శివ, తేజవత్ వస్రం, నర్సింగ్ సుధాకర్, భూపతి నరసింహారావు,కాసాని శ్రీను, సవలం ప్రకాష్, చెరుకూరి ప్రసాద్, వద్ది వెంకటేష్, జూపల్లి కిరణ్, నున్నా గోపాలరావు, వీరబోయిన సీతారాం, చెన్నుబోయిన సత్యం, అన్నపరెడ్డి సుబ్బారావు, ఇనపనూరి రాంబాబు, చల్లా రమేష్, ఇనపనూరి సంతోష్, ఇనపనూరి విశాక్, మహంకాళి తిరుపతయ్య, బేతి శివ, ఎస్‌కే సుభాని, మహమ్మద్ అలీ, అగ్గి కార్తీక్, ఇస్లావత్ లక్ష్మీ, తొల్లెం మల్లేష్, తిరుపతిరావు, ఇటుకల హరి, తాటి సూర్యం, శనగరపు వెంకటేశ్వర్లు, వాడే రాంబాబు, గాలం బాలాజీ, కలంగి లక్ష్మణరావు, సవలం వెంకటేశ్వర్లు, నరేష్, ఈసం అంజి, గడ్డం గోపి, మెచ్చు గోపాల్, ఇటుకల సత్యం, మడి సూర్యం, లకావత్ సత్య, ముత్యాల రాము, పర్స నాగేశ్వరావు, దారావత్ శంకర్, బొప్పి ముత్తు, గుణగంటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి వందలాదిగా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేశారు.





## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**చంద్రుగొండ, జులై 24( జనం సాక్షి ):**
చంద్రుగొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు దారా వెంకటేశ్వరరావు, నల్లమోతు వెంకట నారాయణ, నరుకుల్ల సత్యనారాయణ, మేడా మోహన్ రావు, భూపతి రమేష్,సురా వెంకటేశ్వర్లు, సత్తి నాగేశ్వరరావు, గాదె లింగయ్య, భూపతి శ్రీనివాసరావు, నరుకుల్ల వాసు, వంకాయలపాటి బాబురావు, మద్దుకూరు రేపల్లెవాడ తుంగారం పంచాయతీ సర్పంచులు కృష్ణవేణి,ఇరప స్రవంతి, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యంలో తేలిన స్మార్ట్ కిడ్జ్

**◆బోనాలతో అమ్మవారిని కొలిచిన చిన్నారులు ◆డప్పు దరువులు.. పోతురాజు విన్యాసాలతో కనులపండువ**





**ఖమ్మం, జూలై 24, (జనంసాక్షి) :** "బోనం సమర్పించే భక్తి... అమ్మవారి కరుణ ప్రసాదించే శక్తి... తెలంగాణ ఆత్మను చాటిచెప్పే మహోన్నత సంస్కృతి బోనాలు." ఆ భక్తి భావానికి ప్రతిరూపంగా స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం బోనాల మహోత్సవం కనులపండువగా, భక్తి పారవశ్యంతో వైభవోపేతంగా జరిగింది. డప్పు దరువులు, పోతురాజు విన్యాసాలు, అమ్మవారి వేషధారణలు, రంగురంగుల బోనాలతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. చిన్నారులు తమ తమ ఇళ్లలో భక్తిశ్రద్ధలతో సిద్ధం చేసిన బోనాలను నెత్తిన మోసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం బోనాలకు, గౌరీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాలను తలపై ధరించిన విద్యార్థినులు, ఉపాధ్యాయులు సంప్రదాయబద్ధంగా గ్రామోత్సవం నిర్వహిస్తూ అమ్మవారిని కొలిచారు. గ్రామోత్సవానికి ముందుగా పోతురాజు వేషధారణలో విద్యార్థులు చేసిన ఉత్సాహభరిత విన్యాసాలు వేడుకకు మరింత శోభను చేకూర్చి చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బోనాల పండుగ సజీవ ప్రతీక అని పేర్కొన్నారు. ఈ మహోత్సవం తెలంగాణ వైభవాన్ని ప్రపంచానికి చాటిచెబుతోందని, బోనాల సంబరాలకు అంతర్జాతీయ స్థాయిలోనూ ప్రత్యేక గుర్తింపు లభించడం గర్వకారణమని అన్నారు. ఈ అపురూప సంప్రదాయాన్ని భావితరాలకు అందించి పరిరక్షించాల్సిన బాధ్యత నవతరంపైనే ఉందని సూచించారు. విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల పట్ల గౌరవభావం, మమకారం పెంపొందించాలనే సంకల్పంతో ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా బోనాల సంబరాలను నిర్వహించినట్లు తెలిపారు. ఇలాంటి వేడుకలు చిన్నారుల్లో భక్తి, సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహనను పెంపొందించడమే కాక, ఆనందోత్సాహాలను నింపుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొని బోనాల మహోత్సవానికి మరింత శోభను చేకూర్చారు.



## ఖమ్మంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుక

**ఖమ్మం కార్పొరేషన్ జూలై 24 (జనం సాక్షి)**
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా మాజీ డిసిసిబి చైర్మన్ పురాకుల నాగభూషణం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ ఖమ్మం నగర బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పగడాల నాగరాజు బి రెడ్డి నాగచేంద్ర రెడ్డి మాజీ సుడా చైర్మన్ బస్సు విజయకుమార్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కర్ణాటక కృష్ణ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్ మరియు మాజీ కార్పొరేటర్లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఖమ్మం మమత హాస్పిటల్ నందు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది అదేవిధంగా 15వ డివిజన్ పుట్టకోట ప్రైమరీ స్కూల్ నందు యూత్ నాయకుడు గాదె అనిల్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు 200 స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగింది. 53వ డివిజన్ గాయత్రి మానసిక వికలాంగుల సదన్ నందు కేక్ కట్ చేసి పిల్లలకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు నాగండ్ల కోటి కూరాకుల బాలరాజు శీలంశెట్టి వీరభద్రం బిక్కసాని ప్రశాంత లక్ష్మి మచ్చ నరేందర్ ఊట్కూరి రవికాంత్ బొమ్మెర రామ్మూర్తి మహమ్మద్ తాజుద్దీన్ దేవ భక్తిని కిషోర్ మాజీ కౌన్సిలర్ కొప్పెర నరసింహారావు బోజెడ్ల రామ్మోహన్ మాటేటి కిరణ్ షకీన పాషా సత్తార్మియా తొట్టి కొమురయ్య గొల్లపూడి రాంప్రసాద్ వాంకుడోత్ సురేష్ హెచ్చు ప్రసాద్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# చర్లలో ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు

**◆ 100 మంది రోగులకు ఫలాలు, బ్రెడ్లు పంపిణీ**

**చర్ల, జూలై 24 (జనంసాక్షి)**
బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదిన వేడుకలను చర్ల బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో చర్ల పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. అనంతరం చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు 100 మంది రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి, పారిశ్రామిక రంగ విస్తరణ, ఐటీ ప్రగతి, యువతకు ఉపాధి కల్పనలో కేటీఆర్ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రపంచస్థాయి ఐటీ కంపెనీలు మన రాష్ట్రం వైపు చూస్తున్నాయంటే అది ఆయన చొరవేనని అన్నారు. సుస్థిర పాలన, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ దేశవ్యాప్తంగా యువ నాయకులకు ఆయన ఆదర్శంగా నిలిచారని తెలిపారు. గులాబీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో, కేటీఆర్ మార్గదర్శకంలో బీఆర్ఎస్ పార్టీ రాబోయే రోజుల్లో మరిన్ని ఘన విజయాలు సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, తోటపల్లి మాధవరావు, దినసరపు భాస్కర్ రెడ్డి, పంజా రాజు, కాకి అనిల్, కొంబత్తిని రాంబాబు, గోరింట్ల వెంకటేశ్వరావు, బొజ్జ సాయి ప్రణయ్ (బాచి), బేతంచర్ల నర్సవేణి, ఉప్పరి గూడెం సర్పంచ్ సోయం నాగలక్ష్మి, పెద్ద మిడిసిలేరు సర్పంచ్ బెండబోయిన సుహాసిని, తేగడ సర్పంచ్ మురళి, పాశిగంటి సంధ్య, పాశిగంటి సంతోష్, కవ్వాల రాము, సింగ సంతోష్, రావుల కిషోర్, ఎడ్ల రామదాసు, తెల్లం లక్ష్మీనారాయణ, మామిడి రాజు, బట్ట కొమరయ్య, గుమ్మల నరేంద్ర, గుమ్మల సత్యనారాయణ, దుబ్బ సమ్మయ్య, సాదిక్, గాదంశెట్టి కిషోర్, సృజన్, కుక్కడపు సాయి, ఎర్రావుల ప్రేమ్, వంకాయల వినోద్ తదితరులు పాల్గొన్నారు.







# జనం మెచ్చిన నేత కేటీఆర్

**◆మమతలో ఘనంగా జన్మదిన వేడుకలు**

**◆ పువ్వాడ ఆధ్వర్యంలో కేక్ కటింగ్.. అభిమానుల రక్తదానం**

**◆ విజనరీ లీడర్‌కు శుభాకాంక్షల వెల్లువ**

**ఖమ్మం, (జనంసాక్షి) :**
తెలంగాణను ఐటీ, పారిశ్రామిక రంగాల్లో ప్రపంచపటంలో నిలిపి, నవతరం ఆలోచనలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన విజనరీ లీడర్, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు ఖమ్మం నగరంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మంలోని మమత హాస్పిటల్ ఆవరణలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు, అభిమానుల నడుమ సంబరాలు అంబరాన్నంటాయి. వేడుకలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో నిర్వహించిన రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, యవత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి తమ నాయకుడిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ తెలంగాణను అభివృద్ధి పథంలో పరుగులు తీర్పించిన యువ నాయకుడు కేటీఆర్ ఐటీ, పరిశ్రమల రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టి, లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నవతరం రాజకీయాలకు కేటీఆర్ ఒక దిక్సూచిలా నిలిచారని కొనియాడారు. పట్టుదల, భవిష్యత్ ప్రణాళిక, ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్న నాయకుడు కేటీఆర్ అన్నారు. ఆయన మరెన్నో ఏళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి రాష్ట్రాన్ని మరింత పురోగతి వైపు నడిపించాలి అని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు ఆర్ జె సి కృష్ణ, దేవభక్తుని కిషోర్ బాబు, గొల్లపూడి రాంప్రసాద్, కూరాకుల వలరాజు, నాగండ్ల కోటి, పగడాల నాగరాజు, బి రెడ్డి నాగచంద్రారెడ్డి, బిక్కసాని ప్రశాంత లక్ష్మి, షేక్ మక్బుల్, కర్నాటి కృష్ణ, షేక్ షకీనా, వాంకుడోత్ సురేష్, కందాల వీరేంద్ర, ఉస్మాన్, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, వెంకట్, తమ్మి రమేష్, పరిమళ ప్రవీణ్, షేక్ యూసుఫ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయం చేశారు.







## జంతర్ మంతర్ లో జరిగిన విధ్వంశ కాండను ఖండించిన మాజీ ఎంపీపీ జల్లిపల్లి

### నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి మాజీ ఎంపీపీ జల్లిపల్లి

**అశ్వరావుపేట జూలై23,(జనంసాక్షి):**
నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ చేసి లక్షలాది మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తు తో చాలగాటమాడుతున్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి, యువకులు పార్లమెంటు ఎదుట శాంతియుతంగా ఆందోళనకు బయలుదేరితే విచక్షణ రహితంగా లాటి చార్జి చేయడాన్నీ తీవ్రంగా ఖండించిన అశ్వారావుపేట మండల మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి. సంవత్సరాల తరబడి కోచింగ్ తీసుకొని నీటి పరీక్షకు ప్రిపేర్ అయి పరీక్ష రాస్తే ఆ పరీక్షను లీక్ చేసి విద్యార్థుల భవిష్యత్తు పాడు చేసిన వారు



ఎంతటి వారైనా సరే శిక్షించాలని,ప్రభుత్వం వెంటనే ఇతీజూ విద్యార్థుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఎతీజూ ప్రభుత్వాన్ని కోరారు.విద్యార్థులు తలుచుకుంటే ఏదైనా చేయగలరన్న సంగతి గుర్తుంచుకోవాలని, ఆయన తెలిపారు.దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని విద్యార్థి, యువకులు రోడ్డెక్కి నినాదిస్తున్న విద్యాశాఖ మంత్రితో రాజీనామా చేయించకపోవడం వెనక ఉన్న అంతర్యం ఏమిటని ప్రశ్నించిన అశ్వారావుపేట మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి.



## కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 24 ( జనం సాక్షి )**
తెలంగాణ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూ, ప్రజా సమస్యలను బలంగా లేవనెత్తి ప్రజాగళంగా నిలుస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అద్భుతమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కొనియాడారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ఆయనకు పువ్వాడ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, యువతకు అవకాశాలు, పారిశ్రామిక ప్రగతి, ఐటీ రంగ విస్తరణ, పట్టణాభివృద్ధి వంటి అంశాల్లో కేటీఆర్ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రస్తుతం ప్రతిపక్షంలోనూ ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ సబ్బండ వర్గాల సమస్యలను శాసనసభలోనూ, ప్రజాక్షేత్రంలోనూ గట్టిగా వినిపిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న నాయకుడు కేటీఆర్ అని పువ్వాడ పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయంలో ఖమ్మం జిల్లాతో పాటు నగరం సమగ్రాభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధుల మంజూరులో కేటీఆర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జిల్లా అభివృద్ధి కోసం ప్రతి ప్రతిపాదనకు సానుకూలంగా స్పందిస్తూ ఖమ్మాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు కేటీఆర్ అందించిన సహకారం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. ప్రజాసేవలో మరింత శక్తి, ఉత్సాహంతో కేటీఆర్ ముందుకు సాగాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆకాంక్షించారు.

## మట్టి పరీక్షలు - నేరుగా వరి విత్తే విధానంపై రైతులకు శిక్షణ

**చంద్రుగొండ, జూలై 24 (జనం సాక్షి):**
గానుగపాడు పరిధిలోని రైతులకు శుక్రవారం రైతు ఉత్పత్తిదారుల సంఘం సమన్వయకర్త అరుంధతి ఆధ్వర్యంలో వరి పరిశోధన సంస్థ పరిశోధనా సహచరుడు డా. ఎస్. కవిరాజు ఆధ్వర్యంలో మట్టి పరీక్షలు, నేరుగా వరి విత్తే విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు మట్టి పరీక్షల ప్రాముఖ్యత, నేలలోని పోషక పదార్థాల విశ్లేషణ, పంటకు అవసరమైన ఎరువుల శాస్త్రీయ వినియోగం, నేరుగా వరి విత్తే విధానంలో అనుసరించాల్సిన పద్ధతులపై సమగ్ర అవగాహన కల్పించారు. శాస్త్రీయ వ్యవసాయ విధానాలను అనుసరించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు.
గనుగపాడు రైతు ఉత్పత్తిదారుల సంఘం పరిధిలోని రైతులు ఈ శిక్షణ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చెవుల చందర్‌రావు, సంఘం ప్రధాన కార్యనిర్వాహణాధికారి, సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.





## ప్రకృతి వ్యవసాయం, ఎల్ నినో ప్రభావం పై రైతులకు అవగాహన

**టేకులపల్లి, జూలై 23(జనంసాక్షి):**
ప్రకృతి వ్యవసాయం, ఎల్ నినో ప్రభావం పై రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చింతోనిచలక గ్రామంలో గురువారం అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారిని నీరుడు అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతుల అవగాహన సదస్సులో ఇల్లందు వ్యవసాయ సంచాలకులు లాల్చంద్ హాజరై రైతులకు ప్రకృతి వ్యవసాయము, ఎల్ నినో ప్రభావం పై అవగాహన కల్పించారు.గ్రామంలోని రైతులు తాము పండిస్తున్న పంటలో అర ఎకరం లేదా ఒకమడి వరకైనా ఎలాంటి రసాయన ఎరువులు కానీ, పురుగుమందులు కానీ పిచికారీ చేయకుండా పశువుల పేడ, సేంద్రియ ఎరువులు, వేప, సీతాఫలం, వావిలాకు, వెంపలీ ఆకుల కషాయాలను పిచికారీ చేసి పండించాలని రైతులకు సూచనలు చేశారు. అలాగే ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షాధారిత పంటలు పండించా లని తెలిపారు.ప్రత్తి పంటలో రసం పీల్చు పురుగు లకు ఇమిడాక్లిప్రిడ్ ను ఒక పాళ్ళు మందుకు,4 పాళ్లు నీటిని ఒక టబ్ లో కలుపుకొని మొక్క మొదలులో బొట్టు లా పూస్తే ఖర్చు తగ్గించుకోవచ్చు అన్నారు.అలాగే పామ్ ఆయిల్ పంట లాభదాయ కంగా ఉండడం, తక్కువ నీటిలోను ఎక్కువ వర్షపాతాన్ని తట్టుకోవడం వలన రైతులు పామ్ ఆయిల్ పంటను వేసుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమం లో ఆత్మా చైర్మన్ మంగీలాల్, ఏ ఈ ఓ రెహానా, రైతులు పాల్గొన్నారు.

## జాషువాకు ఘన నివాళులు




**ఖమ్మం కార్పొరేషన్ జూలై 24 ( జనం సాక్షి )**
పద్యానికి కన్నీటి తడినద్ది కులమతాల సమాజ అసమానతలను అక్షరంతో ప్రశ్నించిన విశ్వనరుడు, నవయుగ చక్రవర్తి గుర్రం జాషువా55వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారంనాడు ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం లో అధ్యాపకులు విద్యార్థులు జాషువాకు,ఘన నివాళులు అర్పించారు. ఆయన రచనల ధృక్పథ విలక్షణతను రచనల సారాంశాన్ని, స్మరించు కున్నారు.కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డా.పి.రవికుమార్ ,డా.జె.అనురాధ, కోటమ్మ, కిరణ్ కుమార్, కార్తీక్, ఎం.వి.రమణ డా.లక్ష్మణరావు, వేణు మాధవ్,వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ రోడ్ విస్తరణ పూర్తి చేయాలి

### ఒక బిల్డింగ్ జోలికి ఎందుకు పోవడం లేదో ప్రజలకు చెప్పాలి

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 24 (జనం సాక్షి )**
నిత్యం వేలాదిమంది ప్రయాణించే పాత మున్సిపల్ కార్యాలయం నుంచి రైల్వే స్టేషన్ వరుకు రోడ్ విస్తరణ పనుల్లో ఎందుకు జాప్యం జరుగుతోందో నగర ప్రజలకు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ కమిషనర్ సమాధానం చెప్పాలి అని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం విస్తరణ రోడ్ పనులను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ రైల్ స్టేషన్ రహదారి విస్తరణ పనులు ఒకవైపు పూర్తి చేశారు అని రెండవ వైపు విస్తరణ పనులు ఎందుకు జరగటం లేదు అని ప్రశ్నించారు. రోడ్ మీద జీవనోపాధి కోసం చిరు వ్యాపారులు వ్యాపారం చేస్తే వెంటనే కార్పొరేషన్ అధికారులు రాత్రి కి రాత్రే తొలిగిస్తారు అని మరి రైల్వే స్టేషన్ రోడ్ లో విస్తరణ కు అడ్డుగా వున్న కొన్ని భవనాలు జోలికి ఎందుకు పోవడం లేదు అని ప్రశ్నించారు. రోడ్ వెడల్పు విస్తరణ కోసం పలు చిన్న దుకాణాలు తొలగించి ఒకవైపు రోడ్ విస్తరణ చేశారు అని రెండవ వైపు రోడ్ విస్తరణ కు అడ్డుగా ఉన్న ఒక ప్రజా ప్రతినిధి బిల్డింగ్ జోలికి అధికారులు పోవడం లేదు అని ఆరోపించారు.
సినిమా హాల్ కు సంబంధించిన భవనంలో వున్న దుకాణాలు అధికారులు తొలగించలేక పోతున్నారు అని ఆరోపించారు. నిత్యం పలు రైళ్లు నుంచి రోజూ వేలాది మంది ప్రయాణికులతో ఈ రోడ్ బాగా రద్దీగా వుంటుంది అని దిని వల్ల తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఎదురయ్యే అవకాశాలు రోజూ వుంటున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ కమిషనర్ ఈ రోడ్ విస్తరణ పై దృష్టి సారించి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జబ్బర్, మీరా సాహిబ్, దొంగల తిరుపతిరావు, ఎస్ నవీన్ రెడ్డి, భుక్యా శ్రీనువాసురావు నాయకులు ాఐ నాగులు మీరా, ఉపేంద్ర , బేగం, కూరపాటి శ్రీను, ఇమామ్, యర్రా రంజిత్, జె వెంకన్న బాబు, వెంకటాద్రి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

